KSR02B174

ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం
జులై 2, 2017
స్నేహ

# సాహో చాకో

# స్టార్ సిస్టర్స్

కరీనా, కరిష్మా కపూర్

బాలీవుడ్‌లో వారసత్వ నటులకి క్రేజ్ ఎక్కువ. అలాంటి రంగంలో ఒకే కుటుంబానికి చెందిన తారలు అదీ అక్కచెల్లెళ్ళు సెలెబ్రిటీలుగా సెటిలవ్వడం కొత్త విషయమేం కాదు. ఇండస్ట్రీ పరంగా వున్న గట్టి పోటీని ఎదుర్కోవడంతో పాటు ప్రతిభతో ముందుకెళ్ళగలగడం ఓ మంచి పరిణామం. బాలీవుడ్ స్టార్ సిస్టర్స్‌గానే కాకుండా హీరోయిన్లుగా పేరుతెచ్చుకున్న తారల్లో కరిష్మా, కరీనా కపూర్ ఒకరు. అంతకంటే ముందే బాలీవుడ్‌లోకి అరంగేట్రం చేసిస అక్కచెల్లెళ్ళు కాజోల్ తన చెల్లెలు తనీజ. సినీరంగంలో ఎక్కువ కాలం కొనసాగక పోయినా ....తనీజ నటిగా మంచి గుర్తింపుని తెచ్చుకుంది. శిల్పాశెట్టి తర్వాత తన చెల్లెలు షమిత శెట్టి కూడా ఇండస్ట్రీలో కొనసాగింది. 'మొహబ్బతేన్', 'సాథియా', 'మేరేయార్‌కి షాదీహై', 'జెహర్' చిత్రాలతో పాటు 'పిలిస్తే పలుకుతా' తెలుగు చిత్రంలో కూడా నటించింది షమిత. అలనాటి నటి మున్ మున్ సేన్ కూతుళ్ళు రిమా రైమా సేన్ ఇద్దరూ బాలీవుడ్‌తో స్టార్ ఇమేజ్‌ని సంపాదించుకున్నారు. కమల్ నటవారసులుగా బాలీవుడ్‌కి పరిచయమైన తారలు శృతి, అక్షర హాసన్. వివిధ చిత్ర పరిశ్రమల్లో ఇప్పటికే శృతి అవకాశాన్ని దక్కించుకుంది. 2015లో 'షమితాబ్' చిత్రంలో బాలీవుడ్ లోకి అడుగుపెట్టిన అక్షర ప్రస్తుతం అసిస్టెంట్ డైరెక్టర్‌గా కొనసాగుతోంది. ఈ లిస్ట్‌లో సోనమ్ కపూర్- రియాకపూర్, మలైక- అమ్రితా అరోరా, పరినీతి, ప్రియాంక చోప్రా కూడా చేరిపోయారు. ఇక కత్రీనా కైఫ్ చెల్లెలు ఇసబెల్లె కైఫ్ కూడా త్వరలో బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వనుంది.

సోనమ్, రియా కపూర్

కత్రీనా కైఫ్ ఇసబెల్లె

రీమా రైమా సేన్

శిల్పాశెట్టి షమిత శెట్టి

తనీజ, కాజోల్

KSR023174

# యదార్థాలే యాస్థటిక్స్



**దేవుడి పేరు మీద జరిగిపోతున్న అరాచకాల్ని, మతం, కులం మంటల అకృత్యాల్ని తెరకెక్కించే దమ్ము ఎవరికి ఉంది. అసలలాంటి చిత్రాలను తీసే ఆలోచన ఎవరికి ఉంది. ఇండియా లో ఇది అసాధ్యం అనుకుంటే ఇంకా మీకో అసమాన్య సామా న్యుడి పరిచయమవ్వలేదు. 'రామ్ కే నామ్' (ఇన్ ద నేమ్ ఆఫ్ గాడ్), 'ఫాదర్, సన్ అండ్ ది హోలీ వార్', 'జై భీమ్ కామ్రేడ్' వంటి ఎన్నో డాక్యుమెంటరీల గురించి కూడా తెలియకుంటే కచ్చితంగా ఆనంద్ పట్వర్ధన్ పేరు తెలుసుకోవాలి. అతడి చిత్రాల సమాచారం గురించి వినితీరాలి. ఆనంద్ పట్వర్ధన్ పేరు ఇప్పుడు ఆస్కార్ పురస్కార వేడుకల సందర్భంగా భారత్ నుంచి వెళుతున్న అతిథిగానే కాదు దేశంలోని కుళ్లును కడిగేందుకు ఆలోచన రేకెత్తించిన పరిశోధనాత్మక చిత్రాల రూపకర్త (డాక్యుమెంటరీ ఫిల్మ్‌మేకర్) గాను మరింత వివరంగా తెలుసుకోవాలి.**

ముంబైలో పుట్టి పెరిగిన ఆనంద్ పట్వవర్ధన్ ముంబై విశ్వవిద్యాలయంలో బి.ఎ. ఇంగ్లిష్ పూర్తి చేశాడు. 1970లో సామాజిక శాస్త్రంపై మరో బి.ఎ.ను బ్రాండైస్ విశ్వవిద్యాలయంలో, 1982లో మాస్టర్ ఆఫ్ 'ఆర్ట్స్ అండ్ కమ్యూనికేషన్ స్టడీస్'ను మెక్ గిల్ విశ్వవిద్యాలయాల్లో చదివాడు.

- వియత్నాంపై అమెరికా యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ జరిగిన విద్యార్థుల నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న పట్వర్ధన్, సీజర్ చావెజ్‌కు చెందిన యునైటెడ్ ఫార్మ్ వర్కర్స్ యూనియన్‌లో వలంటీర్‌గా పనిచేశాడు. బీహార్ అవినీతి వ్యతిరేక పోరాటంలోను, ఎమర్జెన్సీ కాలంలో మానవ హక్కుల కార్యమాల్లోను విశేషంగా పాల్గొన్నాడు.
- తనకు 35 ఏళ్ల వయసున్నప్పుడు తీసిన డాక్యుమెంటరీ 'బాంబే: అవర్ సిటీ' (హమారా షెహర్ -1985)తో ఆయన పేరు ప్రపంచానికి బాగా తెలిసింది. మురికివాడల దైన్యంపై తీసిన చిత్రమిది.
- ఈ డాక్యుమెంటరీపై నాలుగేళ్లు కోర్టు కేసులు నడిచాక చివరకు టీవీలో ప్రసారం చేయడానికి వీలు కుదిరింది.
- మానవ హక్కులు, సామాజిక-రాజకీయ విషయాలపై సంచలన డాక్యుమెంటరీలు తీయడానికి అదే ప్రేరణ అయ్యింది.
- జాతి వాదం, అసమగ్ర అభివృద్ధిపై కూడా ఆలోచనాత్మక డాక్యుమెంటరీలు తీస్తూ చాలామంది బుర్రల్లో అభ్యుదయ ఆలోచనల్ని నాటడంలో దిట్టగా వాసికెక్కాడు.
- డాక్యుమెంటరీల్లో జానపద కళలు, పాటలు పెట్టి కనెక్ట్ చేయడం ఆయన టెక్నిక్. మాండలికాలు, వ్యవహారిక భాష తీరు కూడా ఆయన చిత్రాల్లో ఒక ఫీచరే.
- ఎటువంటి స్టైలైజేషన్ లేకుండా యాస్తెటిక్స్‌ను అస్సలు పట్టించుకోకుండా తీసే తన డాక్యుమెంటరీల్ని ఇమ్‌పర్ఫెక్ట్ సినిమాగా తనే పేర్కొన్నా వాస్తవాలకు మాత్రమే పెద్ద పీట వేస్తూ థర్డ్ సినిమా ప్రభావాన్ని వివరిస్తాడు.
- ఆయన చిత్రాల్లో దాదాపు అన్నీ కూడా సెన్సార్ సమస్యను ఎదుర్కొని ఆ తర్వాత న్యాయపర పోరాటంలో ప్రదర్శనలకు వెళ్లాయంటేనే వాటి తీవ్రత, ప్రభావాన్ని అర్థం చేసుకోవచ్చు.
- 1990లో 'ఇన్ మెమొరీ ఆఫ్ ఫ్రెండ్స్' (హిందూ-సిక్కు అల్లర్ల నేపథ్యంలో) అనే డాక్యుమెంటరీతో ఆయన దృష్టి మతం ముసుగులో జరుగుతోన్న పైశాచిక విషయాలపై పడింది.
- 1992లో ఆయన తీసిన 'ఇన్ ది నేమ్ ఆఫ్ గాడ్' (అయోధ్య పరిణామాలపై) వివాదాస్పదం కావడమే కాదు భారీ చర్చకు దారి తీసింది. మతతత్వ శక్తులు ఆ డాక్యుమెంటరీ జనాల్లోకి వెళ్లకుండా చాలా సమస్యలే సృష్టించాయి. కానీ చివరకు అది ప్రదర్శనకు నోచుకుంది.
- అలాంటి కోవకే చెందిన మరో డాక్యుమెంటరీ 'ఫాదర్, సన్ అండ్ హోలీ వార్' 1995లో తీశాడు. యూరప్‌కు చెందిన ప్రముఖ డాక్యుమెంటరీ మేగజీన్ 'డాక్స్' దీన్ని ఎప్పటికీ గుర్తుంచుకునే టాప్-50 అంతర్జాతీయ డాక్యుమెంటరీల్లో ఒకటిగా పేర్కొంది.
- దీన్ని రూపొందించిన 11 ఏళ్ల తర్వాత దూర్‌దర్శన్‌లో ఎటువంటి కట్స్ లేకుండా ప్రసారం చేసేందుకు సుప్రీం కోర్టు తీర్పు ద్వారా వీలు కలిగింది. పదేళ్ల న్యాయపోరాటం చేయాల్సి వచ్చింది. దాడుల భయం వెంటాడిన, కోర్టు కేసులు, ఇతర చిక్కులు వేధించినా కూడా తను చెప్పాలనుకున్న నిజాన్ని నిర్భయంగా డాక్యుమెంటరీల ద్వారా వ్యక్తం చేయడంలో ఎక్కడా వెనుకడుగు వేయలేదు.
- 1997 ముంబైలోని రమాబాయి కాలనీలో అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించినందుకు నిరసన చేపట్టిన దళితుల మీద జరిపిన పోలీస్ కాల్పుల నేపథ్యంగా తీసిన 'జై భీమ్ కామ్రేడ్' 2011లో విడుదలై దేశంలో పెద్ద చర్చే లేవనెత్తింది.
- ఈ డాక్యుమెంటరీ పూర్తి చేయడానికి 14 ఏళ్లు పట్టింది. ఇందులో దళిత కవి, ఉద్యమకారుడు విలాస్ గోగ్రే పాటను కూడా పెట్టారు. రమాబాయి కాలనీ అకృత్యానికి నిరసనగా ఆయన ఆత్మహత్య చేసుకుంటే అప్పటి వార్తాపత్రికల్లో వచ్చిన క్లిప్పింగ్‌ల్ని కూడా ఈ డాక్యుమెంటరీలో షాట్‌లుగా తీశారు.
- 'ఎ నర్మదా డైరీ' (1995) (నర్మదా బచావో ఆందోళన, గిరిజన, మూలవాసుల సమస్యలపై), 'వార్ అండ్ పీస్' (2002)లు ఆయనకు అంతర్జాతీయ గుర్తింపును తెచ్చిపెట్టాయి.
- 'వార్ అండ్ పీస్' డాక్యుమెంటరీని సెన్సార్ బోర్డు 21 కోతలు విధించి ఏడాది పాటు నిషేధం ఎదుర్కొన్నా కూడా పట్వర్ధన్ వెనక్కు తగ్గలేదు. ఇక్కడా న్యాయపోరాటం చేసి ఒకే ఒక కట్‌తో మల్టిప్లెక్స్‌ల్లో విడుదల చేశారు.
- ప్రపంచ ప్రఖ్యాత డాక్యుమెంటరీ ఫిల్మ్‌మేకర్లు జిగా వెర్టోవ్, లూయిస్ బున్యేల్, ఆగ్నెస్ వార్దా, పాట్రిషియో గుజ్‌మెన్, జీన్ రోచ్‌లాంటి వారి సరసన పట్వర్ధన్ పేరు నిలిచిపోయింది.
- డాక్యుమెంటరీ చిత్ర రంగంలో అగ్రగణ్యుడిగా పేర్కొనే మైకేల్ మూర్‌తో సమానంగా పట్వర్ధన్‌ను చిత్రీకరిస్తుంటారు. ఇండియన్ మైకేల్ మూర్‌గా అభివర్ణిస్తారు.
- షెఫీల్డ్ అంతర్జాతీయ చిత్రోత్సవం ఆయన్ను 'ఇన్‌స్పిరేషన్ అవార్డు' (స్ఫూర్తి పురస్కారం)తో గౌరవించింది.
- 2014లో ముంబై అంతర్జాతీయ చిత్రోత్సవం సందర్భంగా శాంతారామ్ జీవిత సాఫల్య పురస్కారాన్ని పట్వర్ధన్ అందుకున్నాడు.
- రచయిత ఎంఎం కల్బుర్గీ, ఉద్యమకారుడు గోవింద్ పన్సారే హత్యలకు నిరసనగా జాతీయ అవార్డుని వెనక్కు ఇచ్చేశాడు.

**- అనన్య ప్రసిద్ధ్**

## ఇండెక్స్


వివరం ................3
ఏఐ కలగంటోంది

తెలుసా........4
చలిగాలి అంటే భయమా..!

నవ్వుల్ పువ్వుల్......... 5

వింత లోకం..........10
బంగారంతో సమానం

సేవా.............. 11
ఫ్లెక్సీ గొడుగు

కవిత్వమ్................14
సెల్ఫీ మరణం

సాహో చాకో

అట్టమీది కథ...6

సందర్భం - 12
క్రికెట్‌లో నారీ భేరీ

కథ ...............15
లచ్చుమ్మ ధైర్యం

ఆపాత చిత్రం.................18
ఇంతేరా ఈ జీవితం

కొత్త పుస్తకాలు................20
ఒక అనివార్య బహుజన కవిత్వం

రుచి.....................21
స్టిక్ మష్రూమ్

బాల నేస్తాలు............23
కొత్త ఆట నేర్పాడు

పద వికాసం........24


### ఆకట్టుకున్న అట్టమీది కథ

స్నేహ అనుబంధంలో 18.6.2017 గానగంధర్వుడు ఘంటసాల గారి గురించిన కవర్ పేజీ ప్రత్యేక వ్యాసం చాలా బాగుంది. ఘంటసాల అలనాటి పాటల మాధుర్యం గురించి చాలా చక్కగా వివరించి నందుకు నా ప్రత్యేక ఆనంద అభినందనలు.

- ఎల్. ప్రఫుల్ల చందు, ధర్మవరం

### గానగంధర్వుడు

అట్టమీది కథ గానగంధర్వుడు చదివింపజేసింది. తన గాన మాధుర్యంతో రసజ్ఞుల్ని అలరించిన ఘంటసాల తెలుగులో కేవలం గాయకుడిగా మాత్రమే కాకుండా సంగీత దర్శకుడిగా రాణించటం ఆయన ప్రతిభకు అద్దం పట్టింది. డ్రామా స్థాయి నుండి సినిమా పాటను, నూతన పోకడకు తీసుకు వచ్చిన ఘనత ఘంటసాలకే దక్కుతుంది. భగవద్గీతను ఆలపించి, తన పేరును శాశ్వతం చేసుకున్న ఆయన పిన్న వయసులో మరణించటం తెలుగువారికి తీరనిలోటు.

- మంకు శ్రీను, కొప్పర్రు

### ఆదివాసీ ఘుమఘుమలు

ముప్పై ఏళ్ళకే మూడు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లతో కెరీర్‌లో ముందుకెళుతున్న ఫార్ములా వన్ రేసర్ హామిల్టన్‌కి హ్యాట్స్ ఆఫ్. నాగాల్యాండ్‌లోని ఓ మారుమూల ప్రాంతానికి చెందిన ఓ ఆదివాసీ అమ్మాయి వంటచేయడంలో అరితేరడమే కాకుండా వివిధ దేశాలకి వెళ్ళి రుచికరమైన నాగాల్యాండ్ సాంప్రదాయ వంటకాలని అక్కడివారికీ అందించడం అభినందనీయం. బోల్డ్ అండ్ డైనమిక్ హీరోగా గుర్తింపుతోపాటు విలక్షణమైన నటనతో జాతీయ స్థాయి అవార్డుని అందుకున్న మనోజ్ బాజ్‌పేయి పరిచయం ఆకట్టుకుంది. తెలుగు సినీ అభిమానులని తన గాత్రంతో మైమరపించిన గాన గంధర్వుడు ఘంటసాల విశేషాలు ఆద్యంతం చదివించాయి. విభిన్న ప్రతిభకు నిర్వచనంగా నిలిచిన అనిల్ ఖ్యాతికి మంచి చిత్రకారుడనే విషయం స్ఫూర్తికలిగించింది. 300పైగా చక్కటి చిత్రాలని వేసిన ఈ చిత్రకారుడు మరింత పేరుతెచ్చుకోవాలని కోరుకుంటున్నాం. నాన్న చెమట చుక్క దేహం, వంతెన కవితలు, ఇదేం వినోదం, గోవింద గోవింద కథ బాగున్నాయి.

- ఎల్.విజయ, అనంతపురం

### అరుదైన స్నేహం

మొసలితో మనిషి దోస్తీ కట్టడం ఒక అద్భుతమైతే ఇరవై ఏళ్ళ పాటు ఆ స్నేహాన్ని పదిలంగా చూసుకోవడం మరో గొప్ప విషయం. గాజు విశ్వం, జలతారు ధారల నుంచి కళ్ళు తిప్పు కోలేక పోయాం.

యూరోలో నాగా రుచులు రెబెల్ యాక్టర్, ఇదేం వినోదం, గోవింద గోవింద కథ, 40 ఏళ్ళ వర్షారణ్యం, కుక్కలకు మ్యాన్షన్లు, 80 కేజీల ఇల్లు, విభిన్న ప్రతిభా చిత్రం బాగున్నాయి. నవ్వుల్ పువ్వుల్ నవ్వు తెప్పించాయి.

- వినూత్న, విజయవాడ


సంచికపై మీ అభిప్రాయాలను పంపాల్సిన చిరునామా: స్నేహ, ప్రజాశక్తి, డోర్ నెం: 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-520002.
మెయిల్ అడ్రస్: snehaweekly.praja@gmail.com



# ఏఐ కలగంటోంది

**కంప్యూటర్‌కు మనిషి బుర్ర సామర్థ్యాన్నిచ్చి స్వతహాగా నేర్చుకునే కృత్రిమ మేధ (ఏఐ)కు మరో అడుగే ఏజీఐ. అంటే మనం ఎలా ఆలోచించి పనులు చేస్తామో అలా అవి చేయగలిగే స్థాయికి రోబోట్లను తీసుకెళ్లడమే. ఆండ్రాయిడ్‌లు (మానవుడి లాంటి రోబోలు) ఇక ఎంత మాత్రమూ సైన్స్ ఫిక్షన్ కాదనేది కొందరి శాస్త్రవేత్తల వాదన. అయితే అటుగా అభివృద్ధి చాలా మెల్లిగా సాగుతోంది. చిక్కంతా కూడా రోబోలు వాటి కవే ఆలోచించి పనిచేయలేకపోవడమే. కానీ ఈ అడ్డంకిని అధిగమించే అవకాశాన్ని గూగుల్ డీప్‌మైండ్ ఏఐ కల్పిస్తోంది. దీనికి కొన్ని న్యూరల్ లింక్‌ల్ని వదిలేయడంతో అది కలలు కనడం మొదలెట్టింది. మనకులానే పీడకలలూ, చిత్త భ్రమలూ దానికి కలిగాయి. ఇదో సంచలనంగా మారింది. దాని గురించి కొన్ని వివరాలు...**

మనిషి మెదడుకు నకలుగా ఏఐని రూపొందించాలనేది శాస్త్రలోకపు పెద్ద కల. ఈ కలను నిజం చేసేందుకు ఏఐలు కలలు కనగలవో లేదో పరీక్షించి చూస్తున్నారు శాస్త్రవేత్తలు. కలలంటే అంతకు ముందు అవి చూసిన సమాచారాన్ని ఓ కొత్త రూపంలో ఊహించగలగడమే. సాధారణంగా కృత్రిమ మేధకు ప్రధాన అడ్డంకేమంటే ఓ కొత్త విషయాన్ని నేర్చుకునే క్రమంలో గతంలో నేర్చుకున్న ఆ తరహా విషయాల్ని మర్చిపోవడమే దీన్నే 'ఫర్‌గెట్టింగ్ కాస్ట్రోఫి'గా పిలుస్తుంటారు. అంటే అంతకు ముందు చదరంగం ఆడటం నేర్చుకున్న ఏఐ ఆ తర్వాత సుడోకు లాంటివి ఆడేందుకు పాత విషయాన్ని విస్మరిస్తుంది. తిరిగి చెస్ నేర్చుకోవాల్సిన పరిస్థితి కలుగుతుంది. మనుషులు, జంతు వులు ఇలా కాకుండా రకరకాల విషయాల్ని ఒకదాని తర్వాత ఒకటి నేర్చుకున్నా గుర్తుంచుకోగలవు. ఆ తర్వాత ఎదురయ్యే సవాళ్లకు, విషయాలకు వీటిని వాడగలవు. కానీ కృత్రిమ మేధ ప్రస్తుతానికి ఈ పనిచేయలేకపోతోంది. గూగుల్ డీప్‌మైండ్ ప్రాజెక్ట్ దీన్నే చేయించాలని ప్రయత్నిస్తోంది. అలా తొలుత పాత సమాచారంతో కొత్తగా ఏఐ ఏదన్నా చేయగలదా అని ఆలోచించి న్యూరల్ నెట్‌వర్క్‌లను విడిచిపెట్టింది. అది గుండ్రటి ఆకారాల్ని జంతువుల కళ్లలా, సైకిల్ చక్రాలుగా మార్చిమార్చి చూడగలిగింది. అంటే అది ఓ రకంగా కల కంటున్నట్టే లెక్క. అలాగే మాదక ద్రవ్యాలను తీసుకునేవారికి వచ్చే హ్యాలుషినేషన్‌ల ఎఫెక్ట్ కూడా డీప్‌మైండ్‌కు కలిగింది. అంటే చిత్త భ్రమ. ఒక తరహా సమాచా రాన్ని మరో తరహా సమాచారంతో మిళితం చేయగ లిగితేనే ఇది సాధ్యపడుతుంది. ఇదెలా ఉందంటే జంతువులు ఎలా కలలు కనగలుతాయని అనుకుం టున్నారో అలా. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగానే 'అన్‌రి యల్' (అన్‌సూపర్‌వైజ్డ్ రీఇన్‌ఫోర్స్‌మెంట్ అండ్ యాగ్జిలరీ లెర్నింగ్ ఏజెంట్) వ్యవస్థ ద్వారా మరో అద్భుత ఫలితాల్ని పొందగలిగారు. 3డి ఫార్మాట్‌లో ఉండే మేజ్ గేమ్ 'లేబర్‌నీత్'ను మిగతా ఏఐల కంటే 10 రెట్ల వేగంతో 'అన్‌రియల్' ఆడేస్తోంది. మరో అసాధారణత ఏంటంటే బాగా నైపుణ్యమున్న మానవ ఆటగాళ్ల సామర్థ్యంలో దాదాపు 87 శాతానికి దీని సామర్థ్యం చేరుకోవడమే.

**కళాత్మక ఊహ**

గూగుల్ ఏఐకి చాలా కళాత్మకత ఉందంటూ కొందరు మెచ్చుకుంటున్నారు. లేకపోతే అదో పెయింటింగ్‌లా కలల్ని కనడమేంటని అంటున్నారు. ఒంటె పక్షులు, కుక్కను పోలిన చేపలు లాంటి వాటిని అది కలగంటోంది. సాధారణంగా కనిపించే వస్తువులని గుర్తు పట్టడమే కాదు వాటిని ఊహల్లో సృజించగలుగుతోంది కూడా. గూగుల్‌కు చెందిన కృత్రిమ న్యూరల్ నెట్‌వర్క్‌లు జంతువుల మెదడు వ్యవస్థను పోలి



ఉంటుంది. ఇంజినీర్లు ఒక చిత్రాన్ని నెట్‌వర్క్‌కు ఇస్తే దాన్ని తొలి న్యూరాన్ల తొలి లేయర్ చూసి తర్వాతి లేయర్‌తో మాట్లాడి అప్పజెబితే దాన్ని అది విశ్లేషిస్తుంది. 10–30 సార్లు విశ్లేషణ నడిచి దానిలోని కీలక విషయాల్ని, ప్రత్యేకతల్ని వేరుపరిచి అసలా చిత్రమేంటనే విషయంపై అవి అవగాహనకు వస్తాయి. ఈ ప్రాసెస్‌నే రివర్స్ చేయడం ద్వారా ఏఐకు సొంతగా ఓ చిత్రాన్ని సృజించే పనిని అప్పజెప్పారు ఇంజినీర్లు. ఇలాంటి ప్రయోగాల్లోనే ఏఐ కలలు కనగలుగు తోందని గుర్తించారు. అయితే కొన్ని విషయాల్ని సృజించడంలో తప్పులు జరుగుతున్నాయి. వాటిలో కొన్ని గమ్మత్తుగా అనిపిస్తాయి. డంబెల్ చిత్రాన్ని సృజించమంటే చేతులతో ఎత్తుతున్న డంబెల్‌ను అది ఊహించడం, ఆకుల్లో పక్షుల్ని, చెట్లలో ఆలయాల్ని, మేఘాల్లో భవనాల్ని ఊహిస్తూ ఆశ్చర్యపరిచింది. ఇవంతా కూడా గూగుల్ న్యూరల్ నెట్‌వర్క్‌లో ఏఐ అంతకుముందు ఎక్కువగా చూసినవే కావడంతో ఇలా భిన్నమైన ఫలితాల్ని ఇచ్చింది. దీన్ని 'ఇన్సెప్షనిజమ్' అని పిలుస్తున్నారు. ఈ కాన్సెప్ట్ మీదే భారీ హాలీవుడ్ చిత్రం కూడా వచ్చింది. మనిషి కలలో మరో కలని అందులో మరో కలని కంటూ అసాధ్యమైన ఊహాలోకంలో నిజంగా ఉన్న భ్రమను కలిగించే ఈ కాన్సెప్ట్ ఏఐ చేస్తోంది. ఇలా ఒక్కో చిత్రం కాకుండా పూర్తి స్వేచ్ఛగా నెట్‌వర్క్‌ను విడిచిపెట్టడంతో అంతులేని ఊహాత్మక ఆలోచనలకు ఏఐకి అవకాశం దొరికింది. ఓ 'బ్లాంక్ కాన్వాస్' పై 'వైట్ నాయిస్' ప్యాటర్న్‌ల్లతో అది డ్రీమ్‌స్కేప్‌ల్ని సృజించింది. అవి ఎంతో అద్భుతంగా ఉన్నాయి. చూడాలి కృత్రిమ మేధ మరెన్ని అద్భుతాల్ని చేస్తుందో.

**- జేఎస్**





తెలుసా

# చలి గాలి అంటే భయమా..!



మనలో చాలా మంది బల్లి, బొద్దింక, పిల్లి ఇలా రకరకాల భయాలని కలిగుంటారు. ఈ భయాన్నే ఫోబియా అని కూడా అంటాం. అయితే వాతావర ణంలో వచ్చే మార్పులకీ భయపడేవారున్నారని మీకు తెలుసా...!

- ప్రతి పది మందిలో ఒకరికి వెదర్ ఫోబియా వుందనేది ఒక నివేదిక.
- చల్లని గాలి తగలగానే మనసు కుదుట పడుతుంది. మరి యాక్రోఫోబియా వున్న వారికైతే తెలినీ భయం మొదలౌతుందట. గాలి శబ్దం వినపడితే చాలు చాలా చిరాకు పడిపోతారట. తరచుగా వారిలో విధ్వంసం తాలూకు భయాలు వెంటాడుతుంటాయి.

- చిరు జల్లుల్లో బైటికెళ్ళడమంటే ఎవరికి ఇష్టముండదు? ఎక్కువగా తడిస్తే ఆరోగ్యం పాడవడం నిజమే. కానీ కొందరు మాత్రం వానాకాలంలో అస్సలు బయటికెళ్ళడానికే ఇష్టపడరట. వానలో బైటికెళ్ళకుండానే తమకేదో అనారోగ్యం వచ్చిందనే భ్రమలో ఎక్కువగా వుండే వీరిని యాంబ్రోఫోబియా వ్యక్తులుగా గుర్తించారు. వీళ్ళు వాన పడగానే ఏడ్చేస్తుంటారట. వాన పడగానే ఎక్కువగా వణికిపోతూ రోడ్డు దాటేందుకు కూడా ఇతరుల సాయం తీసుకుంటారట.



- చైనో ఫోబియాతో బాధపడేవారు శీతాకాలంలో తమ పనులని ఎక్కువ వాయిదా వేస్తుంటారు. చల్లగాలులతోపాటు మంచు తుప్పర్లు వీళ్ళలో ఎక్కువ భయాన్ని కలిగిస్తుంటాయి.
- నిద్రలేమి, వికారం, శ్వాస ఎక్కువగా తీసుకోవడం, భయాందోళనలకు లోనవ్వడం, అరచేతుల్లో చెమటలు పట్టడం లాంటివి ఎక్కువగా వెదర్ ఫోబియా వున్న వాళ్ళలో కనిపించే లక్షణాలు.
- సుడిగాలులు తుఫానులంటే ఎక్కువగా భయపడటాన్ని లైలాప్సోఫోబియాగా గుర్తించారు. తుఫాను సమయంలో పెద్ద ఎత్తున విధ్వంస ఘటనలు లేదా అలాంటి సందర్భాల్లో దగ్గరి వారిని కోల్పోవడం ద్వారా కొందరు ఎక్కువగా లైలాప్సో ఫోబియాకి గురవుతుంటారనేది ఒక నివేదిక.

- ఎక్కువ ఎండని తట్టుకోవడం ఎవరి వల్లా కాదు. అలా అని ఇంటిని అంటిపెట్టుకుని ఉండలేం కదా. మరి అధిక ఉష్ణోగ్రతలకి ఎక్కువగా కొందరు అసహనానికి లోనవుతుంటారు. అతి సున్నితత్వాన్ని కలిగుండే వీరు థెర్మోఫోబియా కారణంగా సూర్యుడిని చూట్టానికి కూడా భయపడుత్తుంటారు.
- సముద్రతీరాల్లో అలలు చేసే శబ్దాలని వింటూ వేగంగా దూసుకొచ్చే నీటి ప్రవాహాల్లో తేలియాడడమంటే ఇష్టపడనివారు వుండరేమో.... అలా అని అలల శబ్దాలకి భయపడిపోయేవారూ లేకపోలేదు. ఆ భయమే సైమోఫోబియా.



- హోమిక్లోఫోబియాని కలిగుండే వారు పొంగమంచుని చూసి తెగ కంగారుపడిపోతుంటారు. పొంగమంచులో తప్పిపోతామనే భయాన్ని ఎక్కువగా కలిగుండే వీళ్లు బయటికెళ్ళడానికి అస్సలు ఇష్టపడరు.

- ఆకాశంలో మేఘాలని చూస్తుంటే అలా వాటితో పాటు మనకీ విహరించాలనిపిస్తుంది. తెల్లని రంగులో ఒక నిర్దిష్టమైన ఆకారంలేని మబ్బుల వంక తలెత్తి చూడాలంటే కొందరు తెగ భయపడిపోతుంటారు. ఆ భయాన్నే నెఫోఫోబియా అంటారు.
- ఇటీవల కాలంలో గ్లోబల్ వార్మింగ్ కారణంగా తీవ్ర వాతావరణ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇలాంటి మార్పులన్నీ క్యాలిమోఫోబియా వున్న వ్యక్తుల్లో భయాందోళనలని ఎక్కువగా పెంచుతున్నాయని ఒక సర్వేలో తేలింది.

# నవ్వుల్ - పువ్వుల్

## రివర్స్ చదువు



వెంగళప్ప పెళ్ళి చూపులకెళ్ళాడు. అమ్మాయితో.....

**వెంగళప్ప** :నువ్వు ఎంత వరకు చదువుకున్నావ్??

**స్వీటీ** : బి.ఎ

**వెంగళప్ప** : నువ్వు చదివిందే రెండక్షరాలు అది కూడా రివర్స్‌లోనా....

## 8 కోస్తే...

**టీచర్** : చంటి ఎనిమిదిలో సగం ఎంత?

**చంటి** : అడ్డంగా కోస్తే సున్నా......నిలువుగా కోస్తే మూడు టీచర్!!

## రాక్షసత్వం

**తమ్ముడు** : మీరు ఈ మధ్య మరీ రాక్షసత్వంగా ప్రవర్తిస్తున్నారు ఎందుకని?

**అన్న** : వారం క్రితం నాకు యాక్సిడెంట్ అయినప్పుడు నీ రక్తమేగా ఎక్కించింది!

## జిఎస్‌టి ప్రేమ

**రవి** : దీప్తి నీకు ఇష్టమైన వాటిగురించడిగితే ఎప్పుడూ నాపేరే చెబుతావు. అంటే నన్ను ఎంతగా ప్రేమిస్తున్నావో కదా!

**తనూ** : 72 శాతం

**రవి** : అదేంటి 100 శాతం కాదా....??

**తనూ** : లగ్జరీ ఐటమ్స్‌పైన 28 శాతం జిఎస్‌టి వుందిగా!!....

## చీకటి ధ్యాస

**తండ్రి** : ఏరా ఈ రోజు పరీక్షకి బాగా చదివావా??

**బంటి** : ఒంటి గంట నుంచి మూడింటి దాకా నైటవుట్ చేసి మరీ చదివా నాన్నా...

**తండ్రి** : రాత్రి నాలిగింటి వరకు కరెంట్ పోయింది కదరా??

**బంటి** : చదువు ధ్యాసలో పడి కరెంట్ పోయింది కూడా చూసుకోలేదు నాన్నా....!!

**తండ్రి** : ఆ........!!

## మరీ అంత కాదు

ఫ్లయిట్‌లో రెండు దేశాల ప్రయాణీకులు ఇలా మాట్లాడుకుంటున్నారు.



**మొదటి వ్యక్తి** : మా దేశస్తులు క్రికెట్ మ్యాచ్ ఓడిపోతే మేం టి.వి సెట్లని పగల కొట్టేస్తాం...తెలుసా!!

**రెండో వ్యక్తి** : మేం మరీ అంత కాదు.....

**మొదటి వ్యక్తి** : అంటే ఏం చేస్తారు...

**రెండో వ్యక్తి** : మరుసటి రోజు ఆ వార్త వచ్చిన న్యూస్ పేపర్‌ని చింపేస్తాం...!!!

### కిసుక్కు సిత్రం

**ఇలా చూడూ...! అలా చూడకు...!!**



**నాకు నచ్చిన చిత్రం** **ఇల్లస్ట్రేటర్ : జోయీ క్లారెన్‌బీక్**

**సేకర్త - జాన్ ప్రభాకర్, మచిలీపట్నం**

# సాహో చాకో

**చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఇష్టంగా లాగించేది చాక్లెట్. ఇంట్లో బుజ్జోడి ఏడుపు ఆపించే మేజిక్కే కాక ఫ్రెండ్‌షిప్‌ని తీయగా వ్యక్తం చేసేది ఈ చాక్లెట్టే. ప్రేయసికి మనసులో మాట పలికించేది.... అమ్మానాన్నల ఆప్యాయతని రుచి చూపించేది చాక్లెట్టే. ఆకాశమంత బహుమతి కావాలనుకునే పిల్లలకు నాలుగు చాక్లెట్ ముక్కలు అందిస్తే అదే ఆనందాల వర్షమని కేరింతల్లో తడిసిముద్దవుతారు. పిల్లలనే కాదు పెద్దల మూడ్‌ని చిటికెలో మార్చేసి ఒత్తిడి నుంచి పక్కకు నెట్టే అవకాశం చాక్లెట్ చప్పరింతల్లో ఉందని అంటారు. చిరు చేదు తగిలినా నోరంతా తీపి చేసే చాక్లెట్‌కు ఓ రోజు పెట్టుకుని వేడుక చేసుకోవడం మొదలైంది. ఒకప్పుడు మాయన్లు చేదు పానీయంగా తాగేసిన కొకొవా ఇప్పుడు మెత్తగా చప్పరించే తీయని చాక్లెట్‌గా ఎలా మారిందనేదే ఈ వారం అట్టమీది కథ.**

- అద్దేపల్లి శర్వాణి
addepalli.sarvani@gmail.com

చాక్లెట్ పేరు వినగానే అందరికీ నోరూరుతుంది. ఓ తియ్యందనం నాలుక మీంచి జ్ఞాపకాల్లోకి జారి పదిలమౌతుందా అన్నంత తీపి అనుభవంగా మిగులుతుంది. ప్రతి ఒక్కరూ ఏదో ఒక సందర్భంలో చాక్లెట్‌తో కనెక్ట్ అయ్యే వుంటారు. బడికెళ్ళనంటూ మారం చేసే పిల్లల దగ్గర నుంచి మార్కులు తక్కువొచ్చాయని బుంగమూతి పెట్టేసుకునే బుజ్జాయిలు, అలక పాన్పెక్కే అమ్మాయిలూ, చాక్లెట్‌ని అప్పుడప్పుడు చప్పరించేస్తుండే పెద్దోళ్ళు ఎవరినైనా బుజ్జగించి మూడ్ మార్చేయాలంటే ఒక చాక్లెట్ ఇవ్వాల్సిందే. మరి చాక్లెట్ మొదట ఏ రూపంలో వుండేదో తెలిస్తే ఆశ్చర్యమేస్తుంది. నిజానికి చాక్లెట్ అంటే మనం షాపుల్లో పిల్లలకి కొనిచ్చే ప్రతిదీ కాదు. కొకొవా గింజల పొడితో చేసిందే అసలైన చాకొలెట్. మిగతావి కేండీలు, టాఫీలు ఇతరత్రా. అయినా ప్రతిదాన్ని చాక్లెట్ అని పిలిచేంతలా దాని పేరు పాపులర్ ఎలా అయిందంటే హిస్టరీ చాక్లెట్ రేఫర్‌లా ఒలిచి తీయాల్సిందే. అతి మామూలుగా కన్పిస్తూ అమూల్యమైన మధురానుభూతిని పంచే చాక్లెట్ల అస్సలు సంగతి చాలానే ఉంది. అసలు చాక్లెట్ చరిత్రలోకి వెళితే అందులో 90 శాతం తాగే పదార్థంగానే ఉంది. అలాగే వగరుగానూ ఉండేది. కానీ, ఇటీవలి 200 సంవత్సరాల నుంచి మాత్రమే తియ్యనైన పదార్థంలా రూపాంతరం చెందింది. ప్రస్తుతం వివిధ రంగులు ఫ్లేవర్లతో పాటు చాక్లెట్ బార్, క్యాండి, మిల్క్ బార్స్ ఇలా మనకి రకరకాల చాక్లెట్లు లభిస్తున్నాయి. మరి ఈ చాక్లెట్ అసలు ఎప్పుడు ఎక్కడి వంట గదిలో పుట్టిందంటే అది పురాతన నాగరికత అయిన మెసొమెరికాలో. ఉత్తర అమెరికా నుంచి మధ్య మెక్సికో, బెలెజ్, గాటెమాలా, ఎల్ సాల్వెడార్, హోండురస్, నికరాగువా, కోస్టారికా వరకు విస్తరించి వుండే ప్రాంతం మెసొమెరికా. ఇక్కడ ఉన్న అనేక జాతులు, తెగల వల్ల సంస్కృతి కూడా మొజాయిక్‌గా తయారైంది. క్రీ.పూ. 1900లో మొట్టమొదట కొకొవా గింజల నుండి ఒక రకమైన పానీయాన్ని తయారుచేసేవారు. చేదుగా వుండే ఈ పానీయాన్ని కాస్త పులవబెట్టి ద్రవ రూపంలో తీసుకునేవారు. అసలు కొకొవా గింజల నుంచి ద్రవాన్ని తయారుచేసుకుని తాగితే ఉత్తేజం కలుగుతుందని తెలుసుకుంది లాటిన్

# తీపెక్కువైంది.. ఇక తినొచ్చు

**డ**చ్‌కి చెందిన కెమిస్ట్ క్యాస్పరస్ వాన్  హౌటెన్ 1815లో కొకోవ గింజల నుండి తీసే ద్రవాలలో ఆల్కలీన్ లవణాలని కలిపే ప్రక్రియ ద్వారా  చాక్లెట్‌లో చేదు శాతాన్ని తగ్గించగలిగాడు. ఆ తర్వాత కొద్ది కాలానికే కొకొవా గింజలని వేయించి వాటి ద్రవంలో వుండే కొవ్వు (కొకొవా బటర్)ని వేరుచేయడం ద్వారా తక్కువ ధరకే చాక్లెట్ ద్రవం అందుబాటులోకొచ్చింది. ఇది చాక్లెట్ ఆధునిక శకం ఆవిర్భావానికి నాంది పలికింది. చాక్లెట్‌లో కొవ్వు శాతాన్ని తగ్గించి తయారుచేసే ఈ ద్రవం 'డచ్ కొకొవా'గా ప్రచారంలోకి వచ్చింది. కొత్త విధానాల ద్వారా ఘన రూపంలోకి తెచ్చిన ఈ చాక్లెట్లు 'డచ్ ప్రాసెస్డ్ చాక్లెట్'గా ఇప్పటికీ అక్కడ పెద్ద సంఖ్యలో అమ్ముడవుతూ ఉంటాయి. కొయెన్‌రాడ్ తన తండ్రితో కలిసి కనిపెట్టిన కొకొవా ప్రెస్ యంత్రం ద్వారా కొకోవ గింజల  శుద్ధి సులభమైంది. ఆ తర్వాత ఎన్నో రుచుల్లో చాక్లెట్ అందుబాటులోకి వచ్చింది. కొకొ బటర్‌ని వేరు చేసిన ద్రవంలో పాలు, పంచదార, యాలకులు, వెనిల్లాలని జోడించి కుకీస్‌ని తయారు

చేసేవారు. ఆ తరువాతి కాలంలో కొకొవా గింజల ద్వారా తీసే ద్రావకానికి కొకావు బటర్, పంచదార, గింజలని వేయించి తయారు చేసే కొకొవా సాలిడ్స్‌ని ఉపయోగించి చాక్లెట్లని తినే రూపంలోకి మలిచారు. ఇప్పుడు మనం తినే చాక్లెట్ల తయారీ అలా మొదలయ్యింది. ప్రపంచవ్యాప్తంగా వందల సంఖ్యలో చాక్లెట్ ఫ్యాక్టరీలు రూపుదిద్దుకున్నాయి. డెన్మార్క్, ఇటలీ, జర్మనీ, ఫ్రాన్స్, యుకె, స్పెయిన్ మెక్సికో దేశాల్లో చాక్లెట్ అభిమానుల టేస్ట్‌కి తగ్గట్టుగా వాటిలో వివిధ రకాల పళ్ళు ఫ్లేవర్లు, డ్రైఫ్రూట్స్‌ని జోడించడంతో చాక్లెట్ తయారీ మరింతగా ఊపందుకుంది. కొకొవా గింజల పొడి, కొకొవా బటర్, బాదం తదితర పదార్థాల మేళవింపుతో వివిధ రుచుల్లో చాక్లెట్లని అందుబాటులోకి తెచ్చారు. కొకొవా ద్రవం చిక్కదనం శాతం కాస్త ఎక్కువగా వుండే డార్క్ చాక్లెట్,  పాల పదార్థాలని ఎక్కువగా ఉపయోగించి చేసే మిల్క్ చాక్లెట్లు, మిల్క్ బార్‌లు, పంచదార పాళ్ళు కాస్త అటు ఇటుగా వుండే సెమీ స్వీట్, అన్ స్వీట్ చాక్లెట్‌లకు ప్రపంచవ్యాప్తంగా వున్న అభిమానుల లెక్క కూడా ఎక్కువే.

అమెరికా ప్రజలే. అంటే ఓ రకంగా ఇదీ మద్యం లాంటిదే. మెసొమెరికా వాసుల మారకాల్లో అంటే ద్రవ్యంగా వాడే నాణేల్లా కొకొవా గింజల్ని వాడారంటే ఇదీ ఎంతగా వారికి మత్తెక్కించిందో అర్థం చేసుకోవచ్చు. ఆజ్‌టెక్ నాగరికతకు చెందిన 'జాకోటల్' అనే పదం నుంచి చాక్లెట్ అనే పదం ఏర్పడింది. కొకో చెట్టును లాటిన్ భాషలో థియోబ్రోమా కొకో అని అంటారు. థియోబ్రోమా అంటే దేవతల ఆహారం అని అర్థం. అప్పట్లో ప్రకృతిని ఎక్కువగా ఆరాధించేవారు. అంటే చాక్లెట్ కూడా గొప్ప ఆహారమేనన్న మాట.

**అపూర్వం.. అబ్బురంగా...**

ఆజ్‌టెక్, మయన్ నాగరికతలకు సంబంధించిన రాజులు పూర్వం కొకో గింజలను ద్రవ్యంగా వినియోగించేవారు. రాజులు, సైన్యాధికారులు, వైద్యులు మాత్రమే కొకో గింజలతో చేసిన పానీయాన్ని తాగేవారు. సామాన్య ప్రజలకు ఈ ద్రవాన్ని తాగే భాగ్యం ఉండేది కాదు. క్రీ.పూ. 1400 నాటికి మెసొమెరికాలోని ఎక్కువ భాగాన్ని హస్తగతం చేసుకున్న  అజ్‌టెక్‌లకి కొకొవా చెట్లని సాగుచేసే విధానాలు మాత్రం తెలీదు. ఇతర దేశాల నుంచి కొకొవా గింజల్ని తెప్పించి ఆక్రమించిన ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఈ చెట్లని సాగు చేయించేవారు. అప్పట్లో ఎక్కువ మంది కొకొవా మొక్కల సాగుపైనే ఆధారపడి జీవించడంతో ఈ విత్తనాలని ఎక్కువ ధరకి అమ్మేవారు. కొకొ సాగుపై అధిక పన్నులు కూడా వసూలు చేసేవారు. అలా అజ్‌టెక్‌లు పాలించే ప్రాంతాల్లో కొకొవా గింజలు మారకంగా మారాయి. 100 కొకొ గింజలకి ఒక టర్కీ కోడి లభించేది.

**అప్పుడే డార్క్ చాక్లెట్**

అజ్‌టెక్‌ల కాలంలో చిక్కని కొకొవా పానీయాన్ని చల్లని ద్రవంగా తీసుకోవడంతో 'డార్క్ కోల్డ్ చాక్లెట్'ల ప్రస్తావన అప్పటి నుంచే వుంది.. అలా మెసొమెరికా సంస్కృతిని పాటించే దక్షిణ మెక్సికో, మధ్య అమెరికా ప్రాంతాల్లో క్రీ.శ. 900-1400 మధ్య చాక్లెట్‌ని ఒక సాధారణ పానీయంగా సంపన్నులందరూ సేవించేవాళ్ళు.. తర్వాత కాలంలో కొకొ గింజల నుండి తీసిన ద్రవానికి  సుగంధ ద్రవ్యాలు, వైన్, మొక్కజొన్న ప్యూరీలని కలిపి ఈ చాక్లెట్‌ని తయారుచేసుకునేవారు. అంటే అప్పుడు చాక్లెట్‌ని తాగేవారన్న మాట. అక్కడి వారు ఎంతో ఇష్టంగా జూరేసే ఆ ద్రవం పేరు 'ఛిలేట్'. దక్షిణ మెక్సికోకి చెందిన బానిసలే ఎక్కువగా ఈ ద్రవ్యాన్ని తయారుచేసేవారు.

**వందేళ్ల రహస్యం**

పదహారో శతాబ్దం నాటికి చాక్లెట్ యూరప్ వాసులకీ పరిచయమయ్యింది. 16వ శతాబ్దంలో మెక్సికోపై దండెత్తి వచ్చిన స్పానిష్



సామ్రాజ్యవాదులు బంగారం, వెండి కాకుండా తమ వెంట కొకోవా విత్తనాలను తీసుకువెళ్లారట. కొకో ద్రవానికి చక్కెరను చేర్చి వగరుదనాన్ని కాస్త తియ్యగా మార్చింది తొలుత వీళ్ళే అంటారు. కొన్నేళ్ళ వరకు ఈ ద్రవం శ్రీమంతుల బేవరేజ్‌గానే ఉండిపోయింది. ఈ తియ్యదనం వల్ల అప్పట్లో యూరప్‌లోని మిగతా దేశాలన్నీ స్పెయిన్ వైపు ఈర్ష్యగా చూసేవి. ఆ ఈర్ష్యా, అసూయలను భరిస్తూనే స్పెయిన్ కొకో రహస్యాన్ని ఓ వందేళ్ల పాటు దాచి పెట్టింది. కానీ, స్పానిష్ రాజు మూడో ఫిలిప్ కూతురు ఫ్రాన్స్‌కు చెందిన ఎనిమిదో లూయిస్‌ను పెళ్లి చేసుకోవడంతో ఈ రహస్యం ప్రపంచం అంతా తెలిసింది. ఎలా అంటే... స్పానిష్ రాకుమార్తె తనతో పాటు చాక్లెట్లను అత్తారింటికి తీసుకువచ్చింది. అలా చాక్లెట్ల సంగతి ఇతర యూరోపియన్ రాజ్యాలకూ పాకిపోయింది. తర్వాత్తర్వాత కొకొవా చెట్లని పెంచడం వైపు అందరి దృష్టి మళ్లింది. భూమధ్యరేఖ ప్రాంతాల్లోని వలస ప్రాంతాల్లో పెద్ద ఎత్తున కొకో, చెరుకు తోటలు పెంచడం మొదలైంది. కానీ, అప్పటిదాకా శ్రీమంతుల ఆహార పదార్థంగానే ఉన్న చాక్లెట్ 19వ శతాబ్దంలో గానీ సామాన్యుల దగ్గరికి చేరలేదు. 20వ శతాబ్దంలో చోటుచేసుకున్న ఎన్నో యుద్ధాల్లో చాక్లెట్ సైనికులకి

ప్రధాన, అత్యవసర ఆహారంగా మారిపోయింది.

**ఇది తెలుసా.....**

వివిధ దేశాల్లో ఇష్టంగా తినే వైట్ చాక్లెట్ నిజానికి చాక్లెట్ కాదు. తీపిపాళ్ళు ఎక్కువగా వుండే ఈ వైట్ చాక్లెట్ ఒక చాక్లెట్ రకం మాత్రమే. అంటే కొకొవాతో తయారు చేసే సాంప్రదాయ చాక్లెట్‌గా దీన్ని పరిగణించరు. పంచదార, పాలు, అతి తక్కువ శాతంలో కొకొవా బటర్‌ని ఉపయోగించి తయారుచేసే వైట్ చాక్లెట్ లేత గోధుమ రంగుతో పాటు రుచిలోనూ భిన్నంగా వుంటుంది. మొత్తానికి నేడు ఓ సగటు అమెరికా పౌరుడు ఏడాదిలో 5 కిలోల చాక్లెట్లు తింటున్నాడని, మన దగ్గరైతే కనీసం కిలో అయినా లాగించేస్తున్నామని చెప్పొచ్చు. ప్రపంచ వ్యాప్తంగా చూస్తే 75 బిలియన్ డాలర్లను ప్రతి సంవత్సరం చాక్లెట్లపై వెచ్చిస్తున్నారని అంచనాలున్నాయి.

**బానిసత్వపు చేదు**

17వ శతాబ్దం ప్రారంభం నుండి 19 శతాబ్దం తొలినాళ్ళ వరకు కొకొవా చెట్ల సాగు అమెరికాలో ఓ కొత్త ఒరవడికి దారితీసింది. చాక్లెట్ పానీయానికి ఫిదా అయిన బ్రిటిష్, డచ్, ఫ్రెంచ్ వాసులకి తగినన్ని కొకో గింజల ద్రవాన్ని అందించడం కష్టమైపోయింది. మెసొఅమెరికా కార్మికులు అప్పటికే జబ్బుల బారిన పడడంతో ఆఫ్రికాలోని వివిధ ప్రాంతాల నుండి ఎక్కువ మందిని కొకొవా సాగు కోసం తరలించారు. కొకొవా సాగులో ఎక్కువ గంటలు పనిచేస్తూ వీళ్ళు బానిస జీవితాన్ని గడపాల్సి వచ్చింది. దీనికి ముఖ్యకారణం కొకొవా గింజల నుంచి ద్రవాన్ని వేరుచేసే కొకొవా ప్రెస్‌ను అప్పటి వరకు కనుగొనకపోవడమే. ఇప్పటికీ కూడా కొకొవా తోటల పెంపకంలో బానిసలుగా మగ్గిపోతున్నవారి సంఖ్య లక్షల్లో ఉంటోందని అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థల వాదన. ఘనా, కోస్ట్ డి ఐవరీ వంటి దేశాలు ఎక్కువగా కొకొవాను పండిస్తున్నాయి. వీటిల్లోనే బానిసల సంఖ్య 23 లక్షల మంది పైమాటేనని వీరిలో ఎక్కువగా బాల కార్మికులేనని కొన్ని సంస్థలు చెబుతున్నాయి. వీరందరినీ అక్రమంగా తరలించారని కొకొవా పరిశ్రమ వల్ల హ్యూమన్ ట్రాఫికింగ్ ఎక్కువైపోయిందని కూడా అవి నివేదికలు అందిస్తున్నాయి. ఇప్పుడిప్పుడే ఈ పరిస్థితిలో మార్పు కనిపిస్తోంది. తమ ఉత్పత్తులు బాల కార్మికుల చేత సాగుచేయించిన పంటలవి కాదని పేర్కొంటూ ప్రత్యేక గుర్తును కూడా కొన్ని కంపెనీలు తమ చాక్లెట్ల ప్యాకింగ్‌పై వేయడం కొత్త పరిణామం. అయితే వీటిల్లోను కొన్ని సమస్యలున్నాయని అంటారు.

**చాక్లెట్ కలాం...**

తమిళనాడులోని పుదుచ్చేరిలో ఓ చాక్లెట్ బొటిక్ వుంది. ఆ బొటిక్ పేరే 'జుకా'. కలామ్‌ని ఆదర్శంగా తీసకుని పైకొచ్చిన వ్యక్తి బొటిక్ యజమాని బాలచంద్రన్. షాప్‌లో కలామ్ చిత్రపటాన్ని పెట్టే కంటే కాస్త విభిన్నంగా ఏదైనా చేయాలనుకున్నాడు. అలా 2015 డిసెంబర్

## మ్యూజియంలో చాక్లెట్ తాజ్‌మహల్



**చా**క్లెట్‌లు పంచే రకరకాల తీపి రుచులని పరిచయం చేసేందుకు ప్రతి దేశంలో భారీస్థాయిలో చాక్లెట్ మ్యూజియాలని ఏర్పాటు చేస్తారు. ఒక్కో ప్రత్యేకతని ప్రతిబింబించే ఈ మ్యూజియంలలో ఏది పెద్దదంటే చెప్పడం కాస్త కష్టమే. ఇంగ్లండ్, స్విట్జర్లాండ్, అమెరికాలోవి ప్రపంచవ్యాప్తంగా పేరొందిన చాక్లెట్ మ్యూజియాల లిస్ట్‌లో చేరిపోయాయి. అమెరికాలోని ఒర్లాండో ప్రాంతంలో వున్న 'వరల్డ్ ఆఫ్ చాక్లెట్ మ్యూజియం'లో వివిధ రకాల చాక్లెట్లే కాదు వివిధ నమూనాల్లో తయారు చేసిన చాక్లెట్ ప్రతిమలని ప్రదర్శిస్తారు. అలా ఒక మిల్క్ చాక్లెట్‌తో తయారుచేసిన మన తాజ్‌మహల్ కూడా ఇక్కడ చోటుదక్కింది.

# బెల్జియం చాక్లెట్ స్టాంప్

చాక్లెట్ కుకీస్, చాక్లెట్ కేక్ గురించి తెలుసు కానీ ఈ చాక్లెట్ స్టాంప్ ఏంటి అనుకుంటు న్నారా..! సెల్‌ఫోన్లు, ఇంటర్‌నెట్‌తో బెల్జియంలో పోస్టల్ సేవలని వినుయోగించు కోవడం తగ్గిపోయింది. క్రమేపి పోస్టల్ సేవలు తగ్గుముఖం పట్టడంతో ఉన్న వాటిని మూసివే యాల్సిన పరిస్థితి వచ్చేసింది. ఆ సంక్షోభాన్ని అడ్డుకునేందుకు బెల్జియం తపాలా శాఖ అమలు పరిచిన ఆలోచనే ఈ చాక్లెట్ స్టాంప్. ఒక ప్రత్యేకమైన పేపర్‌లో చాక్లెట్ ఫ్లేవర్‌ని చొప్పించి తయారు చేసిన ఈ స్టాంప్‌లు యాభై వేలకి పైగా అమ్ముడయ్యాయి. వివిధ రకాల చాక్లెట్‌ల ముఖచిత్రాలతో తయారు చేసిన ఈ చాక్లెట్ స్టాంప్‌ల ద్వారా నలభై శాతం వినియోగదారులని పోస్టల్ శాఖ తిరిగి తెచ్చుకోగలిగింది.

**తీయని వేడుకలు**

❑ అతి పెద్ద చాక్లెట్ బార్‌ను అంటార్కిటికాకి చెందిన కెప్టెన్ రాబర్ట్ స్కాట్స్ 2001లో ఓ వేలం ద్వారా 687 డాలర్లు పెట్టి కొన్నాడు.

❑ చాక్లెట్‌ని పాలతో కలిపి తయారుచేసే చాక్లెట్ మిల్క్ ప్రక్రియని కనుగొన్నది ఐరిష్ వృక్షశాస్త్రజ్ఞుడు సర్ హన్స్ స్లోవానే. 1700లో కనుగొనబడిన ఈ చాక్లెట్ మిల్క్ జమైకాలో ఎంతో ప్రాచుర్యాన్ని సంతరించుకుంది.

❑ ప్రతి చాక్లెట్ బార్‌లో 10 మిల్లీ గ్రాముల కెఫిన్ వుంటుంది. అయితే డార్క్ చాక్లెట్‌లో మాత్రం ఈ లెక్క కాస్త ఎక్కువే.

❑ ప్రపంచం మొత్తం మీదా చాక్లెట్స్‌ని అధిక సంఖ్యలో విక్రయించే ప్రదేశం బ్రుసెల్స్ ఎయిర్‌పోర్ట్. ఇక్కడ ఏడాదికి 800 టన్నుల చాక్లెట్‌లని విక్రయిస్తారు.

❑ మూడింట రెండో వంతు కంటే అధిక కొకొవా ఆఫ్రికాలో సాగుచేయబడుతోంది.

❑ ప్రపంచ దేశాలకి ఎగుమతి చేయబడే కొకొవా గింజల్లో 33 శాతం దక్షిణాఫ్రికాలోని కొట్ డి ఐవొరి ప్రాంతంలోనే సాగుచేయబడుతున్నాయి.

❑ చాక్లెట్ తినక్కర్లేదు ఆ సువాసనలని గ్రహిస్తే చాలట మన మెదడులో థీటా-బ్రెయిన్ తరంగాలు ఉత్తేజానికి లోనుచేసి మనసుకు సాంత్వన కలిగిస్తాయనేది మానసిక నిపుణుల సలహా.

❑ 400 గ్రాముల చాక్లెట్ తయారీకి అవసరమయ్యే కొకొవా గింజలు సుమారు నాలుగొందలు.

❑ ప్రతి సెకనుకు అమెరికన్లు సగటున తీసుకునే చాక్లెట్ 100 పౌండ్లు.

❑ ప్రపంచంలోకెల్లా అతిపెద్ద చాక్లెట్‌బార్ 5792.50 కిలోలతో తయారు చేశారు.

❑ ప్రతి రోజూ ఒక డార్క్ చాక్లెట్‌ని తీసుకోవడం ద్వారా మూడో వంతు గుండె వ్యాధులని తగ్గించుకోవచ్చనేది కొన్ని అధ్యయనాలు చెబుతాయి.

❑ 93 డిగ్రీల ఫారెన్ హీట్‌ని కలిగుండే ఆహార పదార్థం చాక్లెట్. మానవ శరీర ఉష్ణోగ్రతకి అతి దగ్గరగా వుండే ఈ ఉష్ణోగ్రత వల్లే మన నోట్లో చాక్లెట్ త్వరగా కరిగిపోతుంది.

❑ అంతర్జాతీయ కొకొవా సంస్థ నివేదికల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా జరిగే చాక్లెట్ వినియోగంలో సగ భాగం యూరప్‌దే.

❑ బార్ రూపంలో 1842లో మొట్టమొదటసారిగా చాక్లెట్ తయారుచేయబడింది.

❑ కొకొవా చెట్టు కాల పరిమితి 200 సంవత్సరాలు. ఒక్కో చెట్టు ద్వారా ఒక్కో కాపుకు 2500 కొకొవా గింజలు లభిస్తాయి.

❑ చాక్లెట్‌ని మొట్టమొదటగా యంత్రాల ద్వారా తయారుచేసింది (1780)లో స్పెయిన్‌లోని మార్సిలోనాలో.

24లో తన షాపు వార్షికోత్సవం సందర్భంగా కలాం చాక్లెట్ ప్రతిమని చేయించాడు. కలాం నిలువెత్తు రూపంగా తీర్చిదిద్దిన ఈ చాక్లెట్ కళా ఖండం 5'1 అంగుళాల ఎత్తుతో 400 కేజీల బరువు తూగింది. బొటిక్ చీఫ్ చెఫ్ రాజేంద్రన్‌తో కలిసి బాలచంద్రన్ ఈ విగ్రహం తయారుచేయడానికి 108 గంటల సమయం పట్టింది. ఆ తర్వాత ప్రదర్శనకుంచిన కలామ్ చాక్లెట్ విగ్రహాన్ని చూసేందుకు పెద్ద సంఖ్యలో పిల్లలు ఈ బొటిక్‌ని సందర్శించారు. ఇప్పటికీ ఈ విగ్రహాన్ని చూసేందుకు చిన్నారులు జుకా బొటిక్‌ని సందర్శిస్తుంటారు.

**చాకోకు ఓ సినిమా**

పిల్లల్ని ఆసాంతం చాక్లెట్ లోకంలో ముంచెత్తిన తియ్యని చిత్రం 'చార్లీ అండ్ ది చాక్లెట్ ఫ్యాక్టరీ' గుర్తుందా!. ఈ చిత్రంలో ఎక్కువమందిని ఆకట్టుకుంది చాక్లెట్ రివర్. దీన్ని నిజంగా ఏర్పాటు చేశారు. 15,000 గ్యాలన్‌ల నీటిలో చాక్లెట్‌ని కరిగించి నిజమైన చాక్లెట్ నది ప్రవహించేలా చేశారు. ఈ చిత్రానికంటే ముందు చిన్నారుల్ని చాక్లెట్ ప్రపంచంలో ఊగిసలాడించిన చిత్రం 'విల్లీ వోంక అండ్ ది చాక్లెట్ ఫ్యాక్టరీ'. బ్రిటన్‌కి చెందిన చాక్లెట్ వీరాభిమాని 'రోల్డ్ దాల్హ్' 1964లో రచించిన 'చార్లి అండ్ ది చాక్లెట్ ఫ్యాక్టరీ' పుస్తకం ఆధారంగా ఈ రెండు చిత్రాలని నిర్మించారు. రోల్డ్ చిన్నతనంలో కొన్ని చాక్లెట్ కంపెనీలు స్కూళ్ళకి చాక్లెట్లని పంపి వాటిపై సర్వే నిర్వహించేవట. అలా తొలిసారి చాక్లెట్ రుచికి ఫిదా అయిపోయిన రోల్డ్ చాక్లెట్‌పై తన అభిమానాన్ని పుస్తకరూపంలో పెట్టేశాడు. పిల్లల్ని చాక్లెట్ తీరాలకి తీసుకెళ్ళిన ఈ ప్రతులన్నీ ప్రపంచవ్యాప్తంగా లక్షల సంఖ్యలో అమ్ముడయ్యాయి.

**మన చాక్లెట్ రుచులు....**

మనం తినే చాక్లెట్లలో 90 శాతం ఇతర దేశాల నుంచి దిగుమతి అవుతున్నవే. అయితే మన దేశంలో కూడా చాక్లెట్ తయారు చేస్తారనే విషయం ఊటీయో, కొడైకెనాల్‌లో విహారయాత్ర చేసొచ్చే వారికి తప్ప ఎక్కువ మందికి తెలీదు. కూర్గ్, ఊటీ, కోనూర్, కొడైకెనాల్ లాంటి కొన్ని ప్రాంతాల్లో ఇళ్ళలోనే చాక్లెట్‌లని తయారుచేస్తారు. అలాగే చిన్నపాటి చాక్లెట్ పరిశ్రమలు కూడా ఉన్నాయి. స్వచ్ఛమైన తేయాకులతో చేసే టీ, కాఫీయే కాదు స్ట్రాబెర్రీ, కర్జూరా, బాదంలతో తయారుచేసే ఈ హోమ్ మేడ్ చాక్లెట్లు కూడా అక్కడ ఫేమస్సే. చాక్లెట్ స్టాల్స్ లేదా షాపుల్లో విక్రయించే ఈ చాక్లెట్లని యాత్రికులు చలిలో చప్పరించేయడమే కాదు బంధుమిత్రుల కోసం కొనితెస్తుంటారు. ఊటీలో విహారయాత్రలకే కాదు అక్కడ ఏర్పాటు చేసిన చాక్లెట్ మ్యూజియంని సందర్శించేవారు కూడా ఎక్కువే. ఈసారి కొడైకెనాల్, కూర్గ్, ఊటీ ప్రాంతాలకెళితే ఈ చాక్లెట్లని మీరు అస్సలు మిస్సవకండి!

# బంగారంతో సమానం

తెల్ల స్ట్రాబెర్రీ లను చూస్తే మీరు తినే బంగారాన్ని చూసినట్టే. ఎందుకంటే అంత ధర పలుకుతాయవి. బాగా డబ్బెక్కిన జపనీయులకు ఇదో స్టేటస్ ఫ్రూట్. అయితే అన్ని రకాల తెల్ల స్ట్రాబెర్రీలు ఇంత ప్రియం కావు. 'వైట్ జువెల్' లేదా 'షిరోయ్ హౌసెకీ' (తెల్ల రత్నం) అనే రకానికి మాత్రమే అంత ధర పలుకుతుంది.

యషుహితో తెషిమా అనే వ్యవసాయదారు తన పొలంలో నాలుగేళ్లుగా పండిస్తున్న ఈ వంగడానికి చాలా ప్రత్యేకతలు న్నాయి. అందులో ఒకటి ఇది లోపలా బయటా తెల్లగానే ఉండటమట. సూర్యరశ్మి అంతగా తగలకుండా జాగ్రత్త తీసుకోవడం వల్ల యాంథోసైనిన్ స్థాయి తక్కువగా ఉంటుంది. ఇదే పళ్ళ, కూరగాయలకు రంగునిస్తుంది. ఈ టెక్నిక్‌ను ఉపయోగించి యషుహితో తెల్ల స్ట్రాబెర్రీలను పండిస్తున్నా కూడా కేవలం 10 శాతం మాత్రమే పర్‌ఫెక్ట్‌గా ఉంటాయి. వాటిల్లోను కొన్ని మాత్రమే జువెల్స్ అనిపించుకుంటాయి. ఈ అత్యల్ప అందుబాటే వాటి ప్రత్యేకతను ధరనూ అమాంతం పెంచేస్తుంది. డిమాండ్ కూడా కారణమే. సాధారణ స్ట్రాబెర్రీల కన్నా పరిమాణం కూడా పెద్దదే కావడంతో ఒక్కో పండును 600 రూపాయలు పెట్టి కొనుక్కుంటారు. వీటి కన్నా పెద్ద సైజుండే ఎర్రని కొకొటా స్ట్రాబెర్రీలని 1300 రూపాయలు పెట్టి ఒక్కోటి కొని తింటారులెండి. జపాన్‌లో రుచెక్కువే.

# వరసగా 2000 రోజులు

డిస్నీ ల్యాండ్‌ను ఒక్కసారైనా చూడాలనేది కొందరి కల. కానీ కాలిఫోర్నియాకు చెందిన జెఫ్ రీజ్‌కు రోజూ చూడాలనేది అలవాటు... ఇంకా చెప్పాలంటే దినచర్యలో భాగం. 2012లో మొదలైన ఈ అలవాటు ఇప్పటికీ కొనసాగుతోంది. ఈమధ్యే 2000 రోజులు క్రమం తప్పకుండా డిస్నీల్యాండ్ సందర్శించి రికార్డు కొట్టాడు. ఇలా రోజూ అక్కడకు వెళ్లకపోతే మనసేం బాగుండదట. అందుకోసం బంధువులు, స్నేహితుల అంత్యక్రియలకు కూడా హాజరు కాలేకపోయాడు. ఆఖరకు ఆయన ప్రాణ స్నేహితురాలు దొరికింది కూడా డిస్నీల్యాండ్ సందర్శనలోనే. అతడికి ఫ్రీ పాస్ రావడంతో ఇలా ఓసారి పార్కుకు వెళ్లాడు. దీన్ని బహుమతిగా ఎవరో ఇచ్చారు. ఆ రోజు తర్వాత మర్నాడే మళ్లీ ఓసారి చూద్దాంలే అని వెళ్లాడు. కారణం... నిరుద్యోగి కావడం. ఖాళీగా ఏం చేస్తాంలే అనుకుంటూ ఇక ప్రతి రోజు వెళ్లడం మొదలెట్టాడు. ఆ తర్వాత ఉద్యోగం వచ్చాక కూడా ప్రతి సాయంత్రం కచ్చితంగా పార్కులో ఉండాల్సిందే. ఇలా జనవరి 2018 వరకు ఉచితంగా డిస్నీల్యాండ్‌లో అడుగేసేందుకు ఏ సమస్యలేదు కానీ ఆ తర్వాతేంటనే ఆలోచన వస్తోందట. ఇన్నిరోజులుగా అక్కడకు వెళుతున్నా అతడినేమి అక్కడి నిర్వాహకులు ప్రత్యేకంగా పట్టించుకోరు. సాధారణ సందర్శకుడిలానే క్యూలైన్ ఎంత బారున్నా ఓపిగ్గా నిరీక్షించి వెళ్లాల్సిందే. ప్రత్యేక కార్యక్రమాలకు పిలిచింది కూడా లేదు. అయినా జెఫ్ పట్టించుకోడు. డిస్నీల్యాండ్ అంతా చుట్టేశాక ఇప్పుడు కాలక్షేపం సందర్శకులను చూడటం. ఏదేమైనా మనోడి ఓపికకి, తీరుబడికి ఆశ్చర్యపోవాల్సిందే. ఎంత ఫ్రీగా వస్తే మాత్రం మరొకరు అలా వెళ్లగలరా...! ఏమో.



వింత లోకం

# కోటింగ్ వేస్తే...

ఇది రాస్తే మీరు కోడిగుడ్డును టవర్ మీద నుంచి వేసినా పగలగొట్టలేరు. థర్మాకోల్ కప్ మీద ఎంచక్కా కూర్చోవచ్చు. గోడను బాంబ్ బ్లాస్ట్‌లో లేపేయలేరు. నిజమా..! అని ఆశ్చర్యపోకండి. ఇది కొత్తదేం కాదు పదేళ్ల కిందటే వచ్చింది గానీ ఇలా ప్రతిదానికి ఉపయోగించుకునేందుకు ఇప్పుడే అందరికీ తెలుస్తోంది. లైన్-ఎక్స్ అని పిలిచే ఈ వండర్ కోటింగ్‌ను రాస్తే చాలు ఊహించనంత దృఢంగా మారతాయి వస్తువులు. 'డైఫినైల్ మీథేన్-4, 4-డైఐసోసైనేట్ అనే రెండు అణువులు కలయికతో ఈ పదార్థం తయారవుతుంది. ఇవి రెండూ కలిస్తే ఎక్సోథర్మికల్ చర్య జరిపి వస్తువు మీద బిగుసుకుపోతుంది. అత్యధిక ఉష్ణోగ్రతలు, పీడనాల వద్ద వీటిని వేర్వేరుగా ఉంచి ఆ తర్వాత సన్నని నాజిల్ ద్వారా స్ప్రేలా కోటింగ్ వేస్తారు. కోటింగ్ వేసిన కొన్ని నిమిషాల్లోనే దృఢమయ్యే ఈ స్ప్రేతో చాలా జాగ్రత్తగానే ఉండాలి. రెండు అణువులు కలసి పొడవైన చైన్‌లు ఏర్పడతాయి వీటిని తెగ్గొట్టకుండానే సాగదీయొచ్చు. దీని మీద ఓ ప్రయోగం చాలా ఆశ్చర్యపరిచింది. ఓ పుచ్చకాయకు దీన్ని పూసి 150 అడుగుల ఎత్తు నుంచి పడవేస్తే రబ్బరు బంతిలా పైకెగిరిందే కానీ బద్దలవ్వలేదు. అయితే కారును అత్యధిక వేగంతో ఢీకొట్టించినపుడు మాత్రం పనిచేయలేదు. దీన్ని మరింత అభివృద్ధి చేసే ప్రయత్నంలో ఉన్నారు. ప్రస్తుతానికి కొన్ని రకాల బుల్లెట్ ప్రూఫ్ దుస్తుల్లో వాడతున్నారు. సైన్స్ చేసే సిత్రాలివి.



# ఫ్లెక్సీ గొడుగు

**ఇప్పుడు ఎక్కడ చూసినా ఫ్లెక్సీల సమస్యే. చిన్న స్థాయి పుట్టిన రోజు వేడుకల నుంచి రాజకీయ నాయకుల యాత్రల వరకు ప్రతి చోట కూడా ఫ్లెక్సీ ఊర్లను కప్పేస్తోంది. యాత్రలు, పార్టీలు అయిపోయాక వాటిని ఎలా వదిలించుకోవాలో తెలియక కాలుష్యం పెరగడం ఒక సమస్య అయితే పర్యావరణానికి అవి చేస్తున్న నష్టం అంతా ఇంతా కాదు. ఈ సమస్యకు చాలా వినూత్నమైన ఆలోచనలతో పరిష్కారం వెతుకుతున్నారు గూంజ్‌కు చెందిన కొందరు సభ్యులు. వాటిని పౌచ్‌లుగా, పర్సులుగా మార్చడం ఒక తరహా అయితే పేదింటి ఆవాసాలకు వర్షం నుంచి రక్షణగాను వాడుతున్నారు.**

మనం పేదోళ్ల పేటలను చూస్తే ఎక్కువగా తారసపడే చిత్రాలు వారి చిల్లులు పడిన వారి పూరి గుడిసెలకు పాత టార్పాలిన్ పట్టాల్ని, ఫ్లెక్సీ బ్యానర్లను కప్పి ఉంచుకోవడంలాంటివే. గూంజ్ చేస్తుందీ ఇదే అయినా ఓ సరికొత్త పద్ధతిలో ఉపయోగిస్తోంది. రంగు, చిత్రాలను తొలగించి వాటిని ప్రత్యేకంగా కుట్టించి చూడ్డానికి ఆకర్షణీయంగా ఉండేట్టు జాగ్రత్తలు తీసుకుంటోంది. స్వచ్ఛందంగా ఇచ్చిన వాటిని సేకరించి వాటిని ప్రాసెస్ చేసి ఇంటి పరిమాణానికి తగ్గట్టుగా తొడుగు కుట్టించి ఇస్తోంది. అంతే కాదు రూఫ్ లీకై తరగతి గదిలో కూర్చునేందుకు అవస్థలు పడుతున్న పాఠశాల విద్యార్థుల ఇబ్బందుల్ని తగ్గించేందుకు కూడా ఇదే విధానాన్ని అవలంబిస్తోంది. తాత్కాలికంగా అయినా వర్షాకాలం గట్టెక్కేంత వరకు వీటిని ఉపయోగిస్తూనే అలాంటి బడుల సమస్య తీవ్రతను అధికారులకు అర్థమయ్యేలా ఈ కొత్త తరహా నిరసన చేపడుతున్నారు. ఇవి ఒకటో రెండో కాదు వందల సంఖ్యలో ఇళ్లకు ఫ్లెక్సీ పైకప్పుగా మారుతున్న చిత్రం పేదరిక సమస్యను చూపిస్తున్నా ఎంతోకొంత ఉపశమనంగా వాడుతున్నారు. ఇవే కాక వాడి పారేసిన ఫ్లెక్సీలతో



ఉపాధి అవకాశాలకు కొత్త ఆలోచనలు చేస్తున్నారు. ఫ్లెక్సీలతో చాపలను తయారుచేయిస్తున్నారు. చిన్న పట్టాలు, కాలి పట్టాలు లాంటివే కాక వర్షానికి పాడవకుండా పర్సులు, బ్యాగుల లోపల వాడుతున్నారు.

**వరదల సందర్భంలో...**

ఈ ఆలోచనలు మొదలైంది 2013లో. ఉత్తరకాశీలోని గంగోరీలో ఉన్న అక్రుమాల్ సరస్వతి శిశు మందిర్ పాఠశాల పైకప్పు లీకు అవుతుంటే వాడి వదిలేసిన ఓ భారీ ఫ్లెక్సీని సేకరించి కప్పారు. అలా అది ఓ ఏడాది పాటు ఆ స్కూల్ పైకప్పు మరింత పాడవకుండా కాపాడింది. వర్షాకాలం గట్టెక్కిపోయింది. ఇదే ఆలోచనను ఉత్తరాఖండ్‌లోని ఉత్రన్, నల్డ్ గ్రామ ఇళ్లకు ఉపయోగించారు. ఉత్తరాఖండ్ వరదల సమయంలో ఫ్లెక్సీ బ్యానర్లతో చాలా సమస్యలకు ఉపయోగించారు. తాత్కాలికంగా ఫ్లోరింగ్ ఉపయోగించారు. మురికివాడలకు తరలించి చలి, నీటి తాకిడి నుంచి కొంత కాలం బయటపడేలా చేశారు. ఉత్తరకాశీ, గుప్తకాశీ వంటి ప్రాంతాల్లో ఇవి బాగా ఉపయోగపడ్డాయి. రిషీకేశ్‌లోని తమ ప్రాసెసింగ్ సెంటర్‌లోని 2700 చదరపు అడుగుల ఫ్లోర్‌ని ఫ్లెక్సీలతో కప్పే చలి తాకిడి నుంచి బయటపడగలిగారు. ఆ తర్వాత బీహార్, ఒడిశా కేంద్రాలకు కూడా ఇదే పద్ధతిని ఉపయోగించారు. 2008 బీహార్ భారీ వర్షాలు, వరదల సమయంలోను ఫ్లెక్సీలు, వెదురు బొంగులు ఉపయోగించి గొడుగులు, ఇతర ఉపకరణాలకు వాడారు. ఇంట్లోని వస్తువులు పాడవకుండా ప్రొటెక్షన్‌గా ఉపయోగించారు. టార్పాలిన్ కన్నా తక్కువ ధరకే దొరకడంతో పాటు ఉచితంగా వాడిన ఫ్లెక్సీలను ఇస్తుండటంతో ఫ్లెక్స్ పౌచ్‌ల కుటీర పరిశ్రమగా పెట్టేందుకు ఉపయోగపడుతోంది. గ్రామీణ మహిళలకు అతి తక్కువ ధరకే శానిటరీ ప్యాడ్‌లను అందించేందుకు కూడా ఫ్లెక్సీలను వాడుతున్నారు. 'మైప్యాడ్' పేరిట తయారవుతోన్న ఇలాంటివి ఇప్పటికే వేల సంఖ్యలో ఉత్పత్తి చేయగలిగారు. ఇవి చాలామందికి ఉపాధి అవకాశాల్ని కల్పించాయి. మహారాష్ట్ర, బెంగాల్, మధ్యప్రదేశ్, బీహార్, ఉత్తరాఖండ్, ఒడిశా, ఢిల్లీల్లో ఎన్నో మురికివాడలు, గ్రామాల మహిళలకు ఇవి ఆరోగ్యాన్నిస్తున్నాయి.

ఈసారి ఐసిసి మహిళా ప్రపంచ కప్ క్రికెట్ కోట్లాది మందికి జోష్‌ను పంచుతోంది. నెల రోజుల పాటు సాగే ఈ క్రీడా సమరం కోట్లాది మంది వీక్షించే అవకాశాన్ని ఐసిసి కల్పించడమే దీనికి కారణం. అదరగొట్టే ఇన్ స్వింగర్లు, గూగ్లీలు, కళ్లు చెదిరే సిక్సర్లతో టాప్-8 దేశాల్లోని మహిళా క్రికెటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగిపోతున్నారు. ఇప్పటికే టోర్నీ ప్రారంభమయ్యి వారం అయ్యింది. తమ ఆల్‌రౌండ్ ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న క్రీడాకారిణుల మీదే అందరి దృష్టి ఉంది. క్రీడా విశ్లేషకుల రాతల్లో.. కామెంటేటర్ల మాటల్లో నానుతోన్న ఈ సూపర్ క్రికెటర్లలో కొందరికి ఇదే చివరి ప్రపంచ కప్ కూడా అవ్వొచ్చు. కొందరికి ఇదే టర్నింగ్ పాయింట్ కూడా మారొచ్చు. వారి గురించి కొన్ని వివరాలు...





జులన్ గోస్వామి

సందర్భం

## వికెట్ టేకర్...

నిప్పులు చెరిగే బంతులతో ఇండియాకు ఒంటి చేత్తో విజయాలను అందించిన ఘనత జులన్‌ది. జట్టు కెప్టెన్‌గా వ్యవహరించిన భారత మీడియం పేస్ బౌలర్ జులన్ గోస్వామి 2002 చెన్నై వేదికగా ఇంగ్లాండ్ సిరీస్‌లో దేశం తరపున ప్రాతినిధ్యం వహించింది. 34 ఏళ్ల గోస్వామి ఇటీవలే 185 వికెట్‌ను తీసి ప్రపంచ నెంబర్ వన్ బౌలర్‌గా ప్రపంచ రికార్డును నెలకొల్పింది. అటు బ్యాటింగ్‌లోను సత్తా చాటుతూ ఆల్‌రౌండర్ పాత్రకు న్యాయం చేస్తోంది.

# క్రికెట్‌లో

జులై 23న జరిగే ఫైనల్స్‌లో ఎవరు విజేతగా అవుతారనేది పక్కన పెడితే 11వ మహిళా ప్రపంచ కప్‌లో ప్రైజ్‌మనీ కింద రూ.12.50 కోట్లను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ వెచ్చిస్తోంది. ప్రపంచ మహిళా క్రికెట్‌లో సుదీర్ఘ కాలంగా కొనసాగుతూ ఆయా జట్లకు అద్భుత విజయాలను సాధించిన క్రీడాకారిణులు ఎందరో ఉన్నారు. 11వ మహిళా క్రికెట్ ప్రపంచ కప్ వీరికి చివరిది కానుంది. కోట్లాది మంది క్రికెట్ అభిమానుల్ని సంపాదించుకున్న 10 మందికి పైగా ఈ టాప్ ప్లేయర్స్ దాదాపుగా 15 ఏళ్ల పాటు జట్టుకు అమూల్యమైన సేవలందించారు. దేశానికి కప్ అందించి క్రికెట్‌కు వీడ్కోలు పలకాలనేది వారి ఆకాంక్ష.

### నాలుగు వరస సెంచరీలు



శాతర్న్ వెయిట్

బ్యాటింగ్‌లో దిట్ట అయిన న్యూజిలాండ్ క్రీడాకారిణి శాతర్న్ వెయిట్ ఇటీవల ప్రధాన వార్తలకెక్కింది. వరుసగా నాలుగు సెంచరీల్ని చేసిన శ్రీ లంక మాజీ క్రికెటర్ కుమార సంగక్కర రికార్డును సమం చేసింది. వీరిద్దరూ 30 వయస్సు పైబడిన వారు కావడం గమనార్హం. దశాబ్ద కాలంగా జట్టులో అనుబంధం పెనవేసుకున్న వెయిట్ సగటుల్లో అత్యధిక పరుగులు చేసిన మూడో క్రికెటర్‌గా నిలిచింది. 34 వన్డేల్లో 55 సగటుతో పరుగులను సాధించింది. వన్డే ర్యాంకింగ్స్‌లో నెంబర్ త్రీ స్థానానికి చేరుకుంది.

### నెం.1 బ్యాట్స్-వుమెన్

25 ఏళ్ల ఆసీస్ క్రికెటర్ మెగ్ లానింగ్ యువ క్రికెటర్లలో అందె వేసిన చేయిగా నిలిచింది. వన్డే ఫార్మాట్‌లో ప్రపంచ మహిళా బ్యాటర్స్‌లో నెంబర్ వన్ స్థానం ఆమెది. 807 పాయింట్లతో ఇటీవలే అగ్రస్థానానికి చేరుకుంది. 52 సగటుతో 96 స్ట్రైకరేట్‌తో వెయ్యి పరుగులను సాధించిన క్రికెటర్‌గా సత్తా చాటింది. కివీస్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో ఆమె సగటున 163 పరుగులను సాధించి సంచలనం సృష్టించింది. ఇందులో ఓ సెంచరీ కూడా ఉంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలో దిగిన ఆస్ట్రేలియాకు మరోసారి కప్ అందించడంలో కీలక పాత్ర వహించేందుకు మెగ్ తన పాత్ర పోషించేందుకు ఉవ్విళ్లూరుతోంది.

### ఆల్‌రౌండ్ కెప్టెన్



స్టెఫెనీ టేలర్

వెస్టిండీస్ కెప్టెన్ స్టెఫెనీ టేలర్ ఆల్‌రౌండర్‌గా అంతర్జాతీయ క్రికెట్‌లో వెలుగొందుతోంది. ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్-5లో స్టెఫెనీ నిలవడం విశేషం. 636 పాయింట్లతో ఐసిసి ర్యాంకింగ్స్‌లో నెంబర్ టూ బౌలర్‌గా ఎదిగింది. ఆల్‌రౌండర్ నెం:1గా 437 పాయింట్లతో ఎవరికి అందనంత ఎత్తులో నిలిచింది. మిడిల్ ఆర్డర్‌లో అలవోకగా అర్ధ సెంచరీలతో సత్తా చాటుతూ జట్టుకు అపూర్వమైన విజయాలను అందించిన ఘనత వహించింది. కెప్టెన్‌గా వరల్డ్ టి-20 ఛాంఫియన్‌షిప్‌లోను, వన్డేల్లోను జట్టును ఐదో ర్యాంకులో నిలిపేందుకు ఇటీవల ఎడతెగని పోరాటం చేసింది. 2013 టి-20 వరల్డ్‌కప్‌లో టేలర్ 'ప్లేయర్ ఆఫ్ టోర్నీ'గా నిలిచింది. శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో 171 పరుగులతో నాలుగో అత్యధిక స్కోర్ చేసిన క్రికెటర్‌గా నిలిచింది.

### ఇంగ్లాండ్ జులన్



అన్యా షహర్యుసోలే

అన్యా షహర్యుసోలేను ఇంగ్లాండ్ జులన్ గోస్వామిగా అభివర్ణిస్తారు. బ్రిలియంట్ ఇన్‌స్వింగర్స్‌తో ఇంగ్లాండ్ పరిస్థితులకు తగ్గట్టుగా బౌలింగ్ చేయడంలో ఈ మీడియం పేసర్ నేర్పరి. 38 వన్డేల్లో 37 ఇన్నింగ్స్‌ల్లో 48 వికెట్లను తీసింది. జట్టు వైస్ కెప్టెన్‌గా ఉన్నప్పుడు 25 ఏళ్లే. 2014లో బంగ్లాదేశ్‌లో జరిగిన ఐసిసి టి-20 వరల్డ్ కప్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ'గా నిలిచింది. కుడి చేతి బౌలింగ్, బ్యాటింగ్‌తో అదరగొడుతోంది. 2008లో క్రికెట్‌లో ప్రవేశించిన అన్యా 31 వన్డేల్లో 19 వికెట్లతో సత్తా చాటింది. కొత్త బంతితో అద్భుతమైన ఇన్ స్వింగర్లు సంధించగల నేర్పరి. ఇంగ్లాండ్ జట్టుకు ఈమె బౌలింగే కొండంత అండ.

# నారీ భేరి

మెరిజెనీ కాప్

### సఫారీ సంచలనం

ప్రపంచ క్రికెట్‌లో అద్భుత ప్రతిభ మెరిజెనీ కాప్ సొంతం. కేపబుల్ ఓపెనర్‌గా అటు బ్యాటింగ్‌లోను, ఇటు బౌలింగ్‌లోను వేగంగా ఎదిగిన ఈ సఫారీ క్రికెటర్ తన ప్రస్థానం ప్రారంభించి మూడేళ్లే అవుతున్నా ఈ రెండు విభాగాల్లో అద్భుతంగా రాణిస్తోంది. ఐసిసి వన్డే బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో నెంబర్ వన్‌కు చేరిన 27 ఏళ్ల కాప్ ఇప్పటి వరకు 75 వికెట్లను తీసింది. 19 ఏళ్ల ప్రాయంలో ఐసిసి వరల్డ్ కప్ 2009లో ఆస్ట్రేలియా మ్యాచ్‌తో అరంగ్రేటం చేసింది. బహుళా క్రీడా ఈవెంట్లలో రాణించడం విశేషం. నెట్‌బాలర్, అథ్లెట్‌గా సత్తా చాటుతోంది.



ప్రపంచ కప్ ట్రోఫీతో కెప్టెన్స్

### ఆల్‌రౌండర్లు వీరే...

జెన్నీ గున్

17 ఏళ్ల ప్రాయంలో ఇంగ్లాండ్ తరఫున న్యూజిలాండ్‌తో టెస్ట్ క్రికెట్‌లోకి జెన్నీ గున్ ప్రస్థానం మొదలెట్టింది. జాతీయ జట్టులో ఆల్‌రౌండర్‌గా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. మిడిల్ ఆర్డర్ బ్యాటర్‌గా ఎన్నో మరపురాని విజయాలను జట్టుకు అందించింది. 2009 ప్రపంచ కప్‌లో సెమీస్ వరకు అద్భుతంగా ఆడిన గున్ గాయం కారణంగా ఫైనల్స్‌లో న్యూజిలాండ్ మ్యాచ్‌కు దూరం అయ్యింది. ఆమె ఆడనప్పటికీ ఇంగ్లాండ్ కివీస్‌పై నాలుగు వికెట్ల తేడాతో టైటిల్‌ను సాధించింది. 31 ఏళ్ల గున్ స్వదేశంలో జరుగుతున్న వరల్డ్‌కప్ తర్వాత రిటైర్ కావాలని నిర్ణయించుకుంది.

### సిరివర్థనే

శ్రీ లంక మాజీ కెప్టెన్ శశికళ సిరివర్థనే చాలా కాలంగా గాయంతో జట్టుకు దూరమై ప్రపంచ కప్ జట్టులో చేరింది. 32 ఏళ్ల ఈ ఆల్‌రౌండర్ ప్రపంచ క్రికెట్‌లో బెస్ట్ ప్లేయర్‌గా పేరొందింది. అంతర్జాతీయ క్రికెట్‌లో వెయ్యి పరుగులు, 100 వికెట్లను సాధించింది. కుడిచేతి వాటం కలిగిన మిడిల్ ఆర్డర్ బ్యాటర్ మరోసారి జట్టుకు భారీ స్కోర్ల సాధన కోసం భారం మోసేందుకు పావులు కదుపుతోంది. ఇటీవల సీజన్‌లో పలు మ్యాచ్‌లకు దూరమైన ఈమె ప్రపంచ కప్‌లో జట్టు మరిన్ని విజయాలను అందించి రిటైర్ కావడానికి పావులు కదుపుతోంది. గాయాలను ఛేదించి జట్టు కోసం శ్రమించేందుకు ఈ క్రికెటర్ తన శక్తిని ధారపోయడానికే నిశ్చయించుకుంది.

### అలెక్స్ బ్లాక్‌వెల్


అలెక్స్ బ్లాక్‌వెల్

33 ఏళ్ల అలెక్స్ బ్లాక్‌వెల్ ఆస్ట్రేలియా జట్టు తరఫున అత్యధిక మ్యాచ్‌లు ఆడిన క్రికెటర్‌గా పేరు గాంచింది. ఇంగ్లాండ్‌లో నాలుగు దేశాల టోర్నీలో 2003లో క్రికెట్‌లో ప్రస్థానం మొదలెట్టిన అలెక్స్ ఇప్పటి వరకు 34.91 సగటుతో 3,177 పరుగులను చేసింది. అటు బ్యాటింగ్‌లోను, ఇటు బౌలింగ్‌లో జట్టును ఒంటి చేత్తో గెలిపించిన ఆమె ఇంగ్లాండ్ గడ్డపై మరోసారి ఛాంపియన్‌గా అవతరించేందుకు తీవ్రంగా కష్టపడుతోంది.

**- ఈశ్వర్ నెట్టెం**

## ఐదు ప్రపంచ కప్‌లు

ప్రపంచ క్రికెట్ దిగ్గజాల సరసన చేరిన 34 ఏళ్ల భారత కెప్టెన్ మిథాలీరాజ్ అంటే తెలియని వారుండరు. 100కు పైబడి మ్యాచ్‌లను ఆడిన మూడో క్రికెటర్‌గా ఇటీవల ఖ్యాతినార్జించింది. ఐదో ప్రపంచకప్ ఆడుతున్న రాజ్ తొలి టైటిల్ అందివ్వాలన్న పట్టుదలతో ఉంది. 2005లో భారత్‌ను ఫైనల్స్ చేర్చిన ఘనత ఆమెదే. ఇటీవలే 5 వేల పరుగులు పూర్తి చేసుకున్న బ్యాటర్ మిథాలీ ప్రపంచకప్ సీజన్ పూర్తి అయ్యే సరికి 6 వేల పరుగులు సాధించిన తొలి క్రికెటర్‌గా చేరడానికి ఇంకా ఎంత సమయం పట్టేటట్లు కనిపించడం లేదు. వరల్డ్ కప్‌తో కెరీర్ గుడ్‌బై చెప్పేందుకు రాజ్ సిద్ధమైంది. దేశానికి తొలి టైటిల్ అందించిన కెప్టెన్‌గా నిలిచిపోవాలన్న దిశగానే ఆమె పట్టుదలతో లీగ్ దశలో ఆతిథ్య ఇంగ్లాండ్‌ను 35 పరుగుల తేడాతో మట్టి కరిపించింది. 756 పాయింట్లతో ర్యాంకింగ్స్‌లో రెండో ర్యాంకుకు మిథాలీ రాజ్ చేరుకుంది. ఇటీవలే వరుసగా వరుసగా ఏడు అర్థ సెంచరీల సాధించిన తొలి మహిళ క్రికెటర్‌గా ఖ్యాతి గాంచింది.



మిథాలీరాజ్

# ఉరి



అప్పుడప్పుడలా వీధి తలుపులు
గుండెలు బాదుకుంటుంటాయి
ఎప్పుడూ తెరుచుకోని కిటికీలు
వాటంతటవే టపటప కొట్టుకుంటాయి
నిప్పులాంటి నిజమొకటి
అలా వెలిగి
న్యాయం చేతులు
అడ్డం పెట్టేంతలో
అబద్ధాల గాలికి
లొంగిపోతుంటుంది

మేఘాలు నేలను చేరేలోపే
కాలుష్యం చేతిలో
హత్యచేయబడతాయి
మట్టి ఒడిలో తలదాచుకున్న
వరి నారు నీటిడొక్కలెండిపోతాయి
హైటెక్కుల మోజులో పచ్చని చిలకలు
పకగడ్బందీగా ఉరితీయబడతాయి..!!

- వైష్ణవి శ్రీ
8977237345

## ఆహ్వానం

మీ కవితలు పంపాల్సిన చిరునామా:
స్నేహ, ప్రజాశక్తి, డోర్ నెం: 27-30-4, ఆకుల వారి వీధి,
గవర్నర్ పేట, విజయవాడ.-520002.
మెయిల్ అడ్రస్
:snehaweekly.praja@gmail.com

# సెల్ఫీ మరణం

అంతరంగంలోని ఆవేదన
గుండెలోతుల్లోని భావోద్వేగాలు
ఉత్తుంగ తరంగాలై
ఎగిసెగిసి పడుతోన్న వేళ....
నిన్ను నువ్వు సముదాయించుకోలేక
నీ కష్టాలకు కడగండ్లకు
సానుభూతి చూపని సభ్యసమాజంపై...
కసి...కోపం... నిస్సహాయత
ముప్పిరిగొన్న విషాద ఘడియలు
నిన్నీదారుణానికి పురిగొలిపాయి!
కొన్ని క్షణాలు కళ్ళుమూసుకొని
భవిష్యత్ జీవనంలోనికి
తొంగి చూడగలిగితే...
నువ్వే నా మరణమృదంగ ఘోషను
అందమైన విషాద చలనచిత్రంలా
ప్రపంచం ముంగిట ప్రదర్శించే వాడివి కాదు!
మరణంలో జీవితం ముగిసిపోతుంది నేస్తం!
ఆ ఒక్క రోజే నీ గురించి మేము ఆలోచించేది!!
తర్వాత అంతా మామూలే....
మా జ్ఞాపకాల్లో నీ ఆనవాళ్ళు
కించిత్తయినా మిగలవు!
ఆ విపత్కర క్షణంలో నీ నిర్ణయం
వాయిదా వేయగలిగితే
సూర్యుణ్ణి కమ్మిన మేఘాలు
పిల్ల తుమ్మెదలకు చెదిరిపోయిన చందాన
నిన్ను చుట్టుముట్టిన సమస్యల వలయాలు
పటాపంచలై...నీ కన్నులు
ఆనందాశ్రువులను వర్షించేవి కావా!?
ఆత్మస్థైర్యం...మనోబలం లోపించి
పిరికితనాన్ని ఆశ్రయించి
మృత్యువు కౌగిలిలో ఒదిగిపోయావు!
కానీ ...ఒక్కటి మాత్రం నిజం....
రేపటి జీవన వేకువలో
నీ దరి చేరనున్న ఆనందాల హరివిల్లును
నిజంగా చూడలేకపోయావు సుమా!

- విడదల సాంబశివరావు
9866400059





కథ

# లచ్చమ్మ ధైర్యం

చిత్తలూరి సత్యనారాయణ
(నిరంతర)
9133832246

“నువ్వేనయినా చెప్పు. నేను నమ్మను చెల్లె. వాళ్ళకూ మన లెక్కనే కోళ్ళు కొంక నక్కలుం టాయి కదా. మన జోలికెందుకొస్తారు?” కాస్తంత ఆశ్చర్యంగానే ముఖం పెట్టి అంటున్న లచ్చుమ్మ కేసి చూసి గుంభనంగా నవ్వింది శివమ్మ. కోళ్ళతో పాటూ వాళ్ళు కొన్ని గుంతనక్కల్ని పెంచి పోషిస్తారని తెలిస్తే నువ్విట్లా మాట్లాడవు.. అని మనసులో అనుకుంది శివమ్మ. ఆ ఊళ్ళో ఏ మగాడికి లేని దమ్మూ ధైర్యం ఒక్క లచ్చమ్మకే వుందని కూడా లోపలే అనుకుంది.

ఎందుకంటే లచ్చుమంటే ఆళ్ళ ఊరికి సింహస్వప్నం. కత్తులుండవు, కటార్లుండవు. ఎవళ్ళనీ గుద్ది గుద్ది చంపలేదు. కొట్టి చంపలేదు. నెత్తురు చిందకుండా, దెబ్బలు కనిపించకుండా కేవలం,వినిపించి మాత్రమే మనుషులను ఉన్నపళంగా చంపేస్తాది. చచ్చిన ఆనవాలు కూడా దొరకదు. పిడికెడు పిడికెడు మీసాలున్నోడయినా ఆమె ముందు పిల్లిలాగ తోక ముడుచుకుపోవా లసినదే. గొంతులేసిందో చెట్లు ఊగకుండానే తుపాను గాలి వీస్తది. మేఘాలు ముసరకుండానే జడివాన కురుస్తది. వరదలు సాగకుండానే ఊరు ఊరంతా మునిగిపోతది.

అట్లాంటి లచ్చుమింట్లోదే కోడి పోతే ఇంకెందుకూరుకుంటది? అందుకే ఇంకా సరిగ్గా తెల్లారిందో లేదో అందరూ నిద్రలో ఉండగానే ఈ భూకంపం మొదలయింది. ఇండ్లల్ల పడుకున్నోల్లంతా ఒక్కసారిగా భూమి కదిలినట్టయి వంటింట్లో ఉన్నా చెంబూ తపాలలు దొర్లినట్టయి దిగ్గున నిద్ర లేసారు.

వాకిట్లకొచ్చి చూస్తే ఇంకేముంది? లచ్చమ్మ శివాలెత్తిపోతోంది. ముఖ్యంగా ఆ వీధి వీధంతా గడగడా వణికిపోతోంది. ఆమె నోట్లో నోరు పెట్టే సాహసం ఎవరికుంది మరి! అందరూ కిమ్మనకుండా గోడ చాటునో తలుపు చాటునో చెవులానించి ఆమె తిట్ల దండకాన్ని వింటూ ఉన్నారు.

అందరూ పడుకున్నంక అర్ధరాత్రి ఆటంబాంబులేస్తే ఎలా ఉంటుందో అలా అందరి చెవులూ చిల్లులు పడుతున్నాయి. కడుపులో పేగులు దేవుతున్నాయి. ఏ టైములోనయినా వాంతి కావడానికి సిద్ధంగా పొట్టల్ని చేత పట్టుకుని ఊపిరి బిగబట్టి లచ్చమ్మ తిట్లన్నీ మరో దారి లేక వింటూ ఉన్నారు.

తెల్లగా తెల్లారినా వాకిలూడుదామనుకున్న సోయి గూడ మర్చిపోయి లచ్చమ్మ కోపం కురిపిస్తున్న తిట్ల నిప్పుల్లో మాడి మసయిపో తున్నారు కానీ, “పొద్దున్నే గింత గనం మా నిద్దర జెడగొట్టే హక్కు నీకెవరిచ్చిండ్రు” అని అడిగే దమ్మూ ధైర్యం లేని మగాళ్ళంతా ఆడవాళ్ళను బయట కెళ్ళద్దని సైగలు చేసుకుంటూ ఇంకా దుప్పట్లోనే మునగ దీసుకుంటున్నారు. అవసరమయితే చెవులు గట్టిగా మూసుకుంటున్నారు.అయినా సరే లచ్చమ్మ సుప్రభాతం ఐదు గంటలకల్లా యినబడే అల్లా అజాను కాదని వీధి వీధంతా కూడబలుక్కుని కూసే కోడి కూతల్ని తలదన్ని వినిపిస్తూ ఉంది. ఈ తుపాను ఇప్పట్లో వెలిసేది కాదని వెలిసినంకనే పని మొదలు బెడదంలే అనుకుని చాలా మంది ఇండ్లల్ల నుండి బయట కాలుబెట్టే సాహసం ససేమిరా చేయడం లేదు.

మరి అంత ఘనం లచ్చమ్మ తిట్ల తుపానుతో వీధంతా చిగురుటాకులా వణికిపోవడానికి పోయిన కోడి ఎలాంటిదో కూడా తెలుసుకోవాలి మరి !

ooo

లచ్చమ్మ లెక్కనే దుండు దుండుకు భలే లావుగుండేది కోడి. నాలుగు సార్లో ఐదు సార్లో గుడ్లను పొదిగి డజన్ల కొద్దీ పిల్లలు జేసి పెద్ద కోళ్ళగుంపునే తయారు జేసిన బొద్దరు కోడాయే మరి. ఆ కోడి ఇత్తనాలైన ఎన్ని కోడిపుంజులనో పందాల కోసమని పక్కూళ్ళ నుంచి ఆటగాళ్ళు వచ్చి చాలా సార్లు కొనుక్కుని పోయేటోళ్ళు. లచ్చమ్మకు డబ్బులే డబ్బులు. గంప కానుంచి గూడుదాకా ఎదిగింది లచ్చమ్మ కోళ్ళ పరిశ్రమ. ఇంట్లో పిల్లకాయల బడి ఫీజులు, ఇంట్లోకి ఉప్పు పప్పూ కూరగాయలు ఒకటేమిటి! ఇంటికి మగాడి లెక్క ఆ తెల్ల చుక్కల నల్ల కోడే ఎల్లదీసేది.

పొద్దుగాల కోళ్ళ గూట్లోంచి గంపెడు కోడిపిల్లల్నేసుకుని బయటకు పోయిందంటే మళ్ళా మధ్యానానికి బిలబిల మంటా ఇంట్లకొసారొచ్చి లచ్చమ్మ ఎగజల్లే నూకల్నోసారి రుచి చూసాకనే పిల్లలతో సహ మళ్ళా పక్కింటోళ్ళ పెంట గడ్డ మొకాన బడిపోయేది. కూలికి బోయి పొద్దుగూకాల ఆరింటికో ఏడింటికో లచ్చమ్మ ఇల్లు చేరుకునే సమయానికి ఇంటిముందర పందిట్లో లచ్చమ్మ పెట్టిపోయిన గంప చుట్టూ కెక్కెకెక్కే అనుకుంట తన పిల్లలతో మారాం చేస్తూ లచ్చమ్మొచ్చే బజారొంక తలెత్తి తనకోసం ఎదురు చూసే ఆ కోడి అంటే లచ్చమ్మకు చాలా ప్రాణం కాదా మరి!

ఆ వీధిలో లచ్చమ్మకు మల్లేనే చాలా మంది ఇండ్లల్ల కోళ్ళను పెంచుకుంటారు. లచ్చమ్మ ఇంటెదురుగ పూలమ్మక్కూడా ఒక చిన్నపాటి కోళ్ళ గుంపుంది. వాళ్ళకో పెద్ద పుంజు కూడా ఉంది. అప్పుడప్పుడు లచ్చమ్మ కోడి పెట్టా పూలమ్మ కోడి పుంజు కలె తిరుగుతాయి. పూలమ్మ పుంజు లచ్చమ్మ పెట్టకాడికి వచ్చినప్పుడల్లా లచ్చమ్మ కళ్ళల్లో నిప్పులు

దుమికేయి. అట్లాగే పూలమ్మ పుంజు మీది మోజుతో లచ్చమ్మ కోడి పూలమ్మ ఇంటి వాకిట్లోకి వెళితే

చాలు పూలమ్మ ఒళ్ళంతా తేళ్ళు జర్రూ పాకినట్టు ఉండేది.

పాపం మనుషుల్లో ఉన్నంత విషం కోళ్ళకెక్క డిది. లచ్చమ్మ నిప్పుల కళ్ళను పూలమ్మ తేళ్ళు జర్లనూ లెక్క చేయక పుంజు పెట్టలు రెండూ కలిసి తిరిగేవి, కలిసి మేసేవి. లచ్చమ్మ కోడి గుడ్లకొచ్చి పొదిగేసిన ఇరవైఒక్క రోజులు మాత్రం పూలమ్మ పుంజు తెగ బెంగపెట్టుకుని లచ్చమ్మ వాకిట్లోనే కెక్కరిల్లుతా లచ్చమ్మ పెట్ట కోసం తెగ దిగాలుపడి చూసేది.

నూకలేస్తున్నప్పుడో జొన్నలిసురుతున్నపుడో వంకపెట్టి పూలమ్మ పుజ్జునెంత పిలిచినా లచ్చమ్మ వాకిట్లోంచి అస్సలు కదిలొచ్చేది కాదు. ఇది చూసి పూలమ్మకు ఒళ్ళు మండిపోయేది.

లచ్చమ్మ జాలారు నీళ్లన్నీ పొంగిపొర్లి పూలమ్మ ఇంటి ముందుకే చేరతాయి. పూలమ్మ వాకిలంతా చిత్తడి చిత్తడిగా తయారవుటది. ఆ కంపు చిత్తడి భరించలేక

"ఆ జాలారు పూడిక తీయించుకొని సావచ్చుగా. మీ కంపంతా మా ఇంట్లకు తగలబడతంది "అని విసుక్కుంటూ లచ్చమ్మకి వినబడేలా కాస్త గట్టిగానే గుమ్మం ముందు నిలబడి అన్నది పూలమ్మ ఒక రోజు.

అంతే !ఇంతెత్తున గయ్యిమని లేచింది లచ్చమ్మ "నా జాలారు నా ఇష్టం. గిన్నెలు కడుక్కుంట. ఒళ్ళు కడుక్కుంట. అవసరామయితే బాయికాడ మా దొడ్ల గట్టేసిన దున్నపోతులను తోలుకొచ్చి గూడ మా జాలాట్లనే కడుగుత, నువ్వెవతివే నన్ను పూడిక తీసుకొమ్మని సెప్పితానికి "అని ఇష్టమొచ్చినట్టు నోరు పారేసుకుంది.

ఆమె నోటికి దడిసి "రోత మీన రాయేస్తే చింది మన మొకంమీదనే పడుతది.ఆ గయ్యాళి దాంతో ఎందుకే "అని పూలమ్మొల్లాయన సలహా ఇచ్చాడు.మౌనంగా ఉండిపోయింది పూలమ్మ.

అయినా ఆ ఒంక ఈ ఒంక పెట్టి పూలమ్మ పుంజు వాళ్ళ పెట్ట మీద పడుతుందని పెట్టేమో వాళ్ళ పెంటగడ్డ మీద తవ్వుతుందని ఇలా చాలాసార్లు గొడవయింది ఇద్దరికీ. ఇవేవీ తెలియని కోళ్ళు మాత్రం వీలు దొరికినప్పుడల్లా కలిసి మేయడానికి కలిసి తిరగడానికి ప్రయత్నిస్తూనే ఉన్నాయి.

ఒక రోజు పొదిగేసిన తట్ట మీద నుండి దూకేసి కోడిపొంజు కెక్కిరింతలు విన్నదేమో, లచ్చమ్మ పెట్టా పూలమ్మ వాకిట్లోకొచ్చి నిలబడింది. అంతకు ముందే పుంజు కోసం చల్లిన కాసిన్ని జొన్నగింజలు వాకిలి నిండా పది వున్నాయి. పుంజును పలకరించిన పెట్టా పుంజు సైగతోని జొన్నలు ముక్కుతో పొడుసుకుంటూ తింటున్నది.పుంజు పెట్టా

ఒకదానితో ఒకటి కలిసిమెలసి మేస్తున్నాయి.

ఇంతలో ఎక్కడ్నుంచి వచ్చిందో రానే వచ్చింది లచ్చమ్మ, చూడనే చూసింది దృశ్యాన్ని. ఇంకేముంది? నోటి దండకం మొదలు పెట్టింది "పొదిగేసిన కోడిని గూడ బతకనిచ్చేటట్టు లేరు సంవుతులు. కోడి కొంచం నదురుగా వుందని కళ్ళల్ల నిప్పులు బోసుకుంటున్రు. ఏం మందు బెట్టిన్రో ఏమో గానీ ఈ కోడి జావ. ఇది గూడ ఆళ్ళ ఇంటి ముంగిట్లకే ఉరుకుతది పొద్దస్తమానం. దీనింట్ల పీనిగెళ్ళ ఆళ్ళ పుంజు అంటే దీనికెందుకో గింత గనం పడి సస్తది. ఓసారి దాని కాళ్ళిరిగ్గొడితే గానీ దీనికి బుద్ధి రాదు "అనుకుంటూ గుమ్మంలో నిలబడిన పూలమ్మ కేసి కొర కొర చూసింది లచ్చమ్మ.

"నీ చేతులకు జెట్ట బుట్ట. నా కోడి పుంజుకు కాళ్ళిరగొడతావే. ఇరగ్గొట్టే, అప్పుడు జెబుతా నీ సంగతి, నీ పెట్ట సంగతి. నీ పెట్టా పొద్దున్న లేస్తే మా పెంట గడ్డల్నే కులుకుతది గానే. ఈసారి రానీయే ఆ పనేదో నేనే జెస్తగానీ "పూలమ్మ కూడా విరుచుకు పడింది.

చినికి చినికి గాలివానయింది గొడవ. లచ్చమ్మ నోట్ల నోళ్ళు పెట్టలేక పూలమ్మనే సముదాయించేరు చుట్టూ మూగిన జనాలు. ముఖ్యంగా లచ్చమ్మ ఎదురింటి పటేండ్లు. అప్పటి నుండి వీళ్ళిద్దరి మధ్య పచ్చగడ్డి ఎవరూ వెలిగించకుండానే అవసరమైనప్పుడల్లా భగ్గుమంటూ ఉంది.

oooo

అందుకే ఆ రోజు లచ్చమ్మ సుప్రభాతం అందరూ వింటున్నా పూలమ్మకే గుండెలు మండి పోతున్నా యన్నట్టు కనిపిస్తుంది. ఎందుకంటే లచ్చమ్మ అనుమాన మంతా తన మీదేనని తననుద్దేశించే తిడుతుందని పూలమ్మకు అనిపిస్తుంది. నిజానికి గొడవ పడ్డప్పుడు కోపమ్మీద ఏదో మాటవరస కన్నది గానీ పూలమ్మ, పోయిన కోడి పెట్టకి పూలమ్మకి ఏం సంబంధం లేదు. లచ్చమ్మ అనుమానమంతా పూలమ్మ మీదేనని లచ్చమ్మ వరుస చూసినవారేవరికైనా అర్థమైతది. ముఖ్యంగా లచ్చమ్మ ఇంటి ఎదురుగా ఉన్న పటేండ్లకు.. పూలమ్మ పేరు పెట్టే కదా లచ్చమ్మ తిడుతూ ఉంది మరి!



లచ్చమ్మ బారెడు పొద్దెక్కినా ఇంకా మాటలతో ఉతికి ఆరేస్తనే ఉన్నది.కుక్క మీద పిల్లి మీద పెట్టి తిడతనే ఉంది.

"నీ కోడి నేనుదింటే నాకు దగుల్తది. అయినా నాకు కోళ్ళు లేవానె. నీ కోడి నాకెందుకు,నిన్న గాక మొన్న బంగారుమసుంటే నా పుంజొకటి పోయింది. నేనేమయిన నిన్ను తిట్టి పోసిన్నా? ఎవరి పాపం ఆల్లదే "అనుకుంటూ

పూలమ్మ వాకిలి ఊడుస్తూ ఉంది. పూలమ్మను జూసి ఇంకా రెచ్చిపోయింది లచ్చమ్మ.

పేడకళ్ళ కోసమని పొద్దున్నే లచ్చమ్మ ఇంటికొచ్చిన శివమ్మ అంటోంది "ఏ! ఎందుకొర్రుతవు గనీ ఊకో రాదే సెల్లే. నీ సొమ్ము దినోళ్ళేమన్న బాగువడతరా ఏంది ?" అనుకుంట వాకిలూకుతున్న పూలమ్మ కేసి క్రీగంట చూసింది.

శివమ్మను గమనిస్తున్న లచ్చమ్మ నాకు మంచి సపోర్టు దొరికిందిలే అని మురిసిపోతూ "అవును ఏ దొంగాసమితో దిట్టంగా ఉన్నా నా కోడి పెట్టను జూసి కళ్ళల్ల నిప్పులు బోసుకుంది. బాగుపడతరా ఏంది? ఆళ్ళ కోళ్ళు గూడా గట్నేపోతయి. ఎవడో ఒకడు మెడలిరగ్గొట్టి కూరటికల లేదాని మధ్య మధ్యలో తలెత్తి మొండి గోడ మీద నుంచి జూస్తుంది లచ్చమ్మ. మొండి గోడ మీంచి పటేండ్ల ఇల్లు కూడా కనిపిస్తుంది. ఇంట్లో మనుషులు తిరుగుతున్నట్టుగా కూడా అనిపిస్తుంది లచ్చమ్మకు.

"అంతేలే చెల్లే" అనుకుంట బర్రె కాడున్న పెంటకడి తన తట్లలోకి ఎత్తుకుంట బయటి గుమ్మం వైపు దారి తీసింది శివమ్మ.

పెంట తట్ట నెత్తిన పెట్టుకుని పూలమ్మ ఇంటి తిన్నగ రాగానే "ఆ సవితింట్ల పీనిగెల్ల! దాని కోడి ఎవడిగ్గావాలే పూలక్క? అట్లా దిడుతుంది సవితి. దానికయితే పవుతూ నీ మీదనే ఉందక్క అనుమానం. అయినా నీకె గంపెడు కోళ్ళు ఉండే. దాని కోడే గావాల్నా? ఏ దొంగ ముండా కొడుకు మెడలిరుచుకు పోయిండో తియి! అన్నట్టు మీ ఇంట్ల కొంచం ముగ్గుంటే పెడ్తవా పూలక్కా ముగ్గు సొంతం నిండుకుంది మా ఇంట్ల" అనడిగి పూలమ్మ దగ్గర గూడా

తెలివిగా తన అవసరం కానిచ్చుకుని దారి పట్టింది శివమ్మ.

మధ్యాహ్నం దాకా తిట్టి తిట్టి తన పొలం కాడికి బయలుదేరింది లచ్చమ్మ. ఎప్పటిలాగానే కోడి తిరిగొస్తుందేమో అన్న చిన్న ఆశ ఉందేమో లోపల. ఇంతకూ ముందు రెండు సార్లో ఏమో! పోయిందనుకున్న కోడి ఏ చెట్ల పొదల్లోనో రాత్రంతా చిక్కుబడి పోయి తెల్లారి ఇంటికి తిరిగొచ్చిన అనుభవం ఉంది. పందిట్లో మట్టి చిప్పలో కాసిన్ని నీళ్ళు పోసి కోళ్ళ గంప పక్కనే పెట్టి పనికెళ్ళిపోయింది లచ్చమ్మ.

మధ్యాహ్నం అన్నమేళకు తిరిగొచ్చి పందిట్లోకి ఆశగా చూసింది. అల్లంత దూరం నుంచే వాసన పసిగట్టింది. కోడి లేదు, కోడి పిల్లల చప్పుడు లేదు. మరోసారి నోటికి పనిచెప్పి ఆవేదననంతటినీ అక్కసులా కక్కి కోపాన్ని చల్లార్చుకుని

మనసు నిమ్మళం జేసుకుందామని చూసింది గానీ ఎదురున్న పూలమ్మ ఇంటి తలుపులకు తాళం పెట్టి ఉండడం చూసి

విరమించుకుని పొలం బాట బట్టింది మళ్ళీ.

దారిపొంట వెళుతుందనే మాటే గానీ ఎదురొచ్చిన ప్రతీ ముళ్ళ పొదనల్లా పట్టి పట్టి చూసుకుంటూ వెడుతోంది లచ్చమ్మ. ముళ్ళ కంచెలో చెట్ల పొదలలో జాగ్రత్తగా కళ్ళ తోనే వెతుక్కుంటూ నడుస్తూ ఉంది. ఎక్కడయినా బంగారు గుడ్లు పెట్టే బాతు లాంటి తన కోడి కనపడకపోతుందా అనే చిన్న ఆశతో. కానీ ఆమె ఆశ అడియాశే అయింది. తను పని చెయ్యాల్సిన పొలం రానే వచ్చింది.నాటు పనిలో పది కాసేపు పెట్ట సంగతి మర్చిపోయింది.

పొద్దు గూకాల పక్క పొలంలో కలుపు తీతకొచ్చిన శివమ్మ బండ్ల బాటలో కనబడేసరికి ఇద్దరూ మాట్లాడుకుంటూ దారి పట్టారు. శివమ్మ చూడగానే మళ్ళీ తన కోడి గుర్తుకొచ్చి పూలమ్మ మీద అనుమానాన్ని మళ్ళీ తిట్ల దండకంతో వెళ్ళగక్కుతూ ఉంది లచ్చమ్మ.

శివమ్మేమో "నిజమే అక్కా!నాకూ గా పూలమ్మ మీదనే అనుమానముంది. రాజహంససుంటి నీ పెట్టను జూసి ఓర్వలేక పోయున్నదిలే చెల్లే, లేకపోతే ఎప్పుడూ ఆళ్ళ పెంటగడ్డ మీదనే ఆళ్ళ పుంజుతో పాటే తిరిగే మీ పెట్టే ఎందుకు బోద్ది? రోజూ పొద్దుగూకంగానే రెండు కలిసి ఒచ్చి పూలమ్మింటి కాడ ఆళ్ళ పుంజు ఆళ్ళ ఇంట్లకు మీ పెట్టమీ ఇంట్లకు మల్లుతాయని నువ్వేగాదు పూలమ్మ గూడా శానాసార్లన్నది నాతో. ఏ పాటో నీ మీనా కోపంతోనీ ఆ ఆళ్ళ పుంజుతో పాటే మీ పెట్లను గూడా గంప కింద కమ్మేసుంటది. నీ మీన కసి దీర్చుకునుంటదిలే చెల్లే. నువ్వా జాలారు సంగతి పట్టించుకుంటలెవ్వని నీ మీద కోపాన్ని నీకిష్టమైన కోడి పెట్ట మీద చూపించి ఉంటదిలే.

మొన్న పొద్దుగూకాల మా ముత్తడు మీ ఎదురింట్ల పటేలింటి కాడ వడ్ల లోడు దింపుతున్నప్పుడు మీ పెట్ట పూలమ్మ పుంజు కలిసి పూలమ్మ ఇంటెనకాలున్న పెంటగడ్డ మీదికే పోతూ కనిపించినాయి అంట. రాత్రి ఇంటికాడ ఆడిక కల్లు తెచ్చుకుని తాక్కుంట నీ కోడిపోయిన విషయం నేనే లేవనెత్తితే అంటుండు.

నా మొగుడు తాగినప్పుడూ అందునా ఇంటికాడ కల్లులోకి నీసు ముందల బెట్టుకుని కుషారా కుషీ చేసుకున్నప్పుడు అబద్ధమాడడు ఒదినా. ఆళ్ళ పటేలమ్మ, వడ్లలోడు దింపి ఎడ్లకు గడ్డేసి ఇంటికి మల్లుతున్నప్పుడు "ఆగరా ముట్టిగా" అని ఓ పావుకిలో పచ్చి కోడి కూర గూడా పెట్టిస్తే

> **సింహమసుండే లచ్చమ్మ గ్రామ సింహం లెక్క గస పోసుకుంట ఇసుక దిబ్బల మీద దబ్బుమని కూలబడి ఉంది... కోడి కళ్ళలో మెదిలిందో ఏమో... పూలమ్మను ఉత్త పుణ్యానికి ఆడిపోసుకున్నానన్న పశ్చాత్తాపమో.. అలా పడిపోయింది అనుకుంది శివమ్మ.**

తెచ్చుకున్నడు. నేనే వండి కంచుట్ల పిల్లలకో రెండు ముక్కలు దాసుంచి ఆయనకో రెండు ముక్కలు ముంగల బెడితే కల్లులకు తినుకుంట చెప్పిండు. పాపం నా మొగడు.

సుత! భలే బాధ పడ్డడక్క మీ కోడి తలుచుకుంట.

నాకయితే పూలమ్మ మీదనే అనుమానం. అదే అన్నాను నా మొగనితో సుత. నేనీ మాట అనటంతోటే పడీ పడీ నవ్విండు మా ముత్తయ్య." అదేంది అయ్యా అట్లా నవ్వుతున్నావు పిచ్చిపమైనెక్కిందా? లేకపోతే తాగే కల్లు ఏమన్నా తలకాయల తిప్పుతుందా?" అని అడిగిన.

ఆడి సమాధానం ఇనేసరికి నా కాళ్ళ కింది భూమి కదిలినట్లయింది. ఆదు కళ్ళు దాగి ముక్కలు సప్పరిత్తుంటే నా కళ్ళు దిరిగినట్లయింది.

ఏమన్నాడో దెలుసా?ధాన్యం ఇంటికొచ్చిన సందర్భంగా పూలమ్మ ఇంటెనకాల ఉన్న పటేండ్లు జీతగాల్లందరికి దావతి జెప్పినారంట. ఓ పది పన్నెండు మంది జీతగాల్లంతా పటేండ్ల ఇంటెనకాల తోట గట్లనే తాగుడు పీకుడు వంటా గింటా అంతా అక్కన్నే కానిచ్చిరంట. నా నోటికి దడిచి మా ముత్తయ్య నేను దావతికుండను పటేలమ్మ, ఇంట్ల మా పోరోక్కతే ఉంది. నేను ఇంటికి పోతా అని అడిగినాడు అంట. ఆ దావతిలోనే ఒండిన కోడి కూరేసి ఓ నాలుగు సీసాల కళ్ళు గూడ నా మొగుని చేతికిచ్చి పంపిందట. ఊళ్ళ అందరూ ఆ పటేండ్లు ఇచ్చిన దావతి గురించే చెప్పుకున్నారు. బాగ దాగినంక మా ముత్తయ్య అన్న మాటలు నాకింకా గుండెల్ల గొట్టుగుంటనే ఉన్నయి.

"అబ్బ ! పటేలమ్మ పెడితే పెట్టిందా గానీ ఇంకో నాలుగు ముక్కలు పెడితే బాగుండునే, తింటావుంటే తినబుద్ధవుతాంది కూర. గుడ్లు పెట్టే దిట్టమయిన కోడి పెట్టలయితేనే గింత రుచి కొడతదే "అనుకుంట కంచుడంత నాకవట్టిండు. అప్పటి దాన్క నా అనుమానం గూడ పూలమ్మ మీదే ఉండే." అని నిట్టూర్చి "ఏదేమయినా నువ్వు పూలమ్మను క్షమించమని అడగాలక్కా. అనవసరంగా ఆడిపోసుకున్నావు" అని లచ్చమ్మ వైపు తలదిప్పి చూసిన శివమ్మ షాకు దిన్నది.

సింహమసుండే లచ్చమ్మ గ్రామ సింహం లెక్క గస పోసుకుంట ఇసుక దిబ్బల మీద దబ్బుమని కూలబడి ఉంది... కోడి కళ్ళలో మెదిలిందో ఏమో... పూలమ్మను ఉత్త పుణ్యానికి ఆడిపోసుకున్నానన్న పశ్చాత్తాపమో.. అలా పడిపోయింది అనుకుంది శివమ్మ.

"అయ్యో ఉన్నట్టుండి గట్ల బడితివేందక్క?" అని చేతిల నీళ్ళ బాటిలు లచ్చమ్మ నోటికి అందించింది. కాసిన్ని నీళ్ళు తాగి కుదుట పడ్డంక శివమ్మ అందించిన చేయి అందుకుని లేచి నిలబడి నోరిప్పింది లచ్చమ్మ నీరసంగా.

నువ్వన్నట్లు నేను పూలమ్మకు క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదు చెల్లే... ఆ విషయం పూలమ్మకు కూడా

తెలుసు"... అనేసరికి ఈసారి మరింత షాకు తింది శివమ్మ...

"అదేంది అక్కా? అట్లంటావు... నాకు అర్ధమయిత లేదు... కాస్త వివరంగా చెప్పవా అంది. షాకు లోంచి కాస్త తేరుకుంటూ...

ఈసారి లచ్చమ్మ శివమ్మ కేసి చూస్తూ గుంభనంగా నవ్వింది..

"కోళ్ళు కొంకనక్కలతో పాటూ కొన్ని గుంట నక్కల్ని పెంచి పోషిస్తారని నాకూ తెలుసు. ఆ గుంటనక్కలే నా కోడి పని పట్టి ఉంటాయని కూడా నాకు ఎప్పుడో తెలుసు... నా కోపాన్ని అంతా పూలమ్మ మీద పెట్టి వాళ్ళనే తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టాను. ఈ విషయం పూలమ్మకు ముందే తెలుసు... లేకపోతే ఎంత నోరున్న దాన్నయినా.. కోళ్ళను కోసినట్టు మనుషుల పీకలు కోసే మనూరి పటేండ్లను ప్రత్యక్షంగా తిట్టి పోయగలనా ? ఆ ధైర్యం నాకు మాత్రం ఎక్కడుంది... అంటూ శివమ్మ చేతిని ఆసరాగా పట్టుకుని ముందుకు లాగింది లచ్చమ్మ. శివమ్మ మాత్రం ముక్కు మీద వేలేసుకుని లచ్చమ్మనే చూస్తూ నిలబడింది.

★

ఆపాత చిత్రం



# ఇంతేరా ఈ జీవితం...

వాహినీ స్టూడియోస్‌కి బి.యన్. రెడ్డి గారికి విడదీయరాని అనుబంధం వుంది. ఆ సంస్థ అధినేత మూల పురుషుడు  మూలా నారాయణ స్వామి దగ్గర్నుండి బియన్ రెడ్డి గారికి భాగస్వా మ్యం వుంది. బియన్ రెడ్డి అంటే బండ్రెడ్డి నరసింహారెడ్డి దర్శక నిర్మాతలు. బి నాగి రెడ్డి నిర్మాత మాత్రమే. ఆయన అప్తమిత్రుడు చక్రపాణి గారు లేకుండా ఏ నిర్మాణాన్నీ చేపట్టలేదు. ఆసియాలోనే ప్రతిష్టాత్మకమైన స్టూడియో.... అప్పటి బి.ఎన్.కె ప్రెస్సూ వారిద్దరి యాజమాన్యం లో వర్థిల్లినవే....వారి అనుబంధం అటువంటిది! నాగిరెడ్డి గారు బియన్ రెడ్డిగారి తమ్ముడు.  బియన్ రెడ్డి గారికి వ్యాపార వ్యవహారాలు అంతగా తెలీవు. ఎంతసేపూ కళాత్మకమైన సినిమాల గురించి ఆలోచించడం...కథా చర్చలు నిర్వహిం చడం... మంచి కథలు మంచి పాటలు విని పరవశించిపోయే సున్నితమైన మనస్తత్వం బియన్ రెడ్డి గారిది. అలా కథా చర్చల్లో పాల్గొంటుండగా ఒక మంచిలైను దొరికింది. ఆ లైను ఫ్రెష్‌గా అనిపించింది. దాన్ని హ్యాండిల్ చేస్తే మంచి సినిమా అవుతుందనిపించింది. ఆస్థాన కవులు డి.వి. నరసరాజుగార్ని, పద్మరాజుగార్ని పిలిపించారు. తన మనసులోని ఆలోచనల్ని చెప్పారు. అలా బైటికొచ్చిన ఆ చిత్రం పేరే 'రంగులరాట్నం'!

కథ ఎంత వేగంగా పుట్టిందో అంతే వేగంగా అంతరించిపోయింది. దానిక్కారణాలు కథలైను అంతగా ఎక్కువమందికి నచ్చలేదు. అంతకంటే ముందు చక్రపాణిగారి మనసుకి పట్టలేదు. చక్రపాణి గారికి పట్టలేదంటే...నాగిరెడ్డిగారికీ పట్టనట్టే! అయితే బయటపడలేదు. కొంతకాలం గ్యాప్ వచ్చింది.

**కథ మొదలయ్యింది ఇలా...**

బియన్ రెడ్డి గారికి పట్టుదల ఎక్కువ  తను ఏ సినిమా నిర్మించినా నష్టానికి సిద్ధమైపోయి నిర్మించడం అలవాటు..."పోతే పోయింది. ఒక పనిచేద్దాం...అందరూ కొత్త నటీనటులతో సినిమాతీస్తే  ఎలా వుంటుంది?" తన మనసులో మెదిలే ఆలోచనని నరసరాజు పద్మరాజుల దగ్గర బయటపెట్టారు. పిచ్చి ముదిరింది. రోకలి తలకుచుట్టుకుంది అన్నట్లు తీవ్రంగా వుంది వ్యవహారం అని లోలోపలే అనుకున్నారు. తల్లి ప్రేమకు నిలువెత్తు నిదర్శనం ఈ కథ! ఒక్క తల్లి సెంటిమెంటు ఈ సినిమాని నిలబెడుతుందా? దీనికి అదనపు ఆకర్షణలు కావాలి. అలాగని ఏదో నాలుగు పిచ్చి సన్నివేశాలు తీస్తే రెడ్డిగారు ఒప్పుకోరు. కథ మొదటి నుంచి చివరి దాకా బౌండ్ బుక్‌లో వుండాలి. ఆ సన్నివేశాల రూపకల్పన...చిత్రీకరించేందుకు అనువైన సెట్టింగ్స్, నటీనటుల ఆహార్యం.... ఏదైనా సినిమా అయిపోయే వరకూ ఫ్లోర్ దాటి బైటికెళ్ళకూడదు.. ఇదీ రెడ్డిగారి ప్లాను. అలాగని బఫూనరీ కామెడీ గానీ, చౌకబారు కథనంగానీ వుండకూడదు. మొత్తానికి కథ పూర్తియిందని అనిపించారు. అంతే కాదు కథ బాగా వచ్చింది. కథలో పాత్రలకు జవసత్వాలున్నాయి. రెడ్డిగారికి ఈ సినిమా వర్కవుట్ అవుతుందన్న నమ్మకం వచ్చింది.

**నటీనటులు**

తల్లి పాత్ర అనుకుంటున్న సమయంలో అంజలీదేవి మెరిసింది. అంత బరువైన పాత్ర అంజలీదేవి కాకుండా మరొకరు పోషించలేరు. అప్పుడే నటుడుగా పరిచయమైన 'తేనెమనసులు' సినిమా హీరో రామ్మోహన్  అన్న పాత్రలోనూ...

బి.యస్సీ అగ్రికల్చర్ చదువు పూర్తిచేసుకు వచ్చిన కుర్రాడు చంద్రమోహన్ తమ్ముడి పాత్రలు కన్‌ఫర్మ్ అయ్యాయి. విజయనిర్మల  బాలనటిగా ఎన్నో చిత్రాల్లో నటించినా  'పాండురంగమహత్యం'లో హీరోయిన్‌గా అదే తొలిసారిగా చేసింది. వ్యాయామశాల అధినేత కూతురుగా వాణిశ్రీ నటించింది. బియన్ రెడ్డి గార్కి సహాయదర్శకుడిగా వున్న కాకరాల ఈ చిత్రంలో సిక్కోలు యాసలో మాట్లాడే వ్యక్తిగా కనిపిస్తాడు. ఒక్కమాటలో చెప్పాలంటే చాలా పొదుపుగా ఈ  సినిమా తీశారు. ఆర్ట్ డైరెక్టర్ ఎ.కె శేఖర్ తెలివిగా సెట్సు వేయడం జరిగింది. ఒక పెద్ద సెట్టు ఒకపక్క రిచ్‌గా  మరో పక్క పూర్, ఇంకోపక్క పాటల చిత్రీకరణకి అనుకూలంగా వుండేలా జాగ్రత్తపడ్డారు.

**సంక్షిప్తంగా కథ**

తల్లి.. ఇద్దరు కొడుకులు. పెద్దకొడుకు చదువు, పదవి, భోగభాగ్యాలు ఇవ్వే ప్రపంచం. చిన్నకొడుకు ప్రేమానురాగాలు...అవినీతిని క్షమించలేక పోవడం...తిండి కలిగితే కండ గలదోయ్ ...కండగలవాడేను మనిషోయ్ ఇదీ నైజం. అన్నిటినీ మించి తల్లి అంటే పంచప్రాణాలు. పహిల్వాన్ కూతురి పాత్రలో వాణిశ్రీ. చిత్రమేమిటంటే ఈ పాత్రల ఔచిత్యాన్ని అనుసరించే కథ నడుస్తుంది. పెద్ద కొడుకు బాగా చదివి సంపన్నుల దృష్టిలో పడతాడు. చిన్నకొడుకు చదువులేకపోయినా అందరికీ తలలో నాలుకలా వుంటూ...తల్లిని కళ్ళల్లో పెట్టుకొని చూసుకుంటాడు. పదవి కోసం పాకులాడే అన్నయ్య జీవితంలో కొన్ని అసాంఘిక శక్తులతో కలవడం చోటుచేసుకుంటుంది. ధనవ్యామోహంతో తల్లినీ...తమ్ముడ్నీ అందర్నీ పోటీ చేస్తాడు. అన్నకు కళ్ళు తెరిపించాలనీ, మంచి తనం మానవత్వం

విలువలు తెలియ చెప్పాలనీ అన్నకి పోటీగా తమ్ముడు ఎన్నికల్లో నిలబడతాడు. అన్నదమ్ముల మధ్య పోటీని ఆపమని తల్లితో కొంతమంది చెప్తారు. ఎవరూ వినిపించుకోరు. ఘర్షణ పడతారు. అప్పుడు తల్లిపాత్ర చేత ఒక డైలాగు చెప్పిస్తాడు. అది ఆ రోజుల్లో చాలా మంది తల్లులకు వాడుకపదంలా అయిపోయింది. అదే 'నా రెండు కళ్ళల్లో ఏ కంటికి నీరొచ్చినా బాధ ఒక్కటే!... అంటుంది. ఈ ఘర్షణలో తల్లి గాయపడుతుంది. పెద్ద కొడుక్కి కనువిప్పు కలుగుతుంది. మంచితనం అనుబంధాల విలువల్ని తెలుసుకుంటాడు. అయితే నటీనటులు అభినయం మాత్రం అనుభవం వున్న తారల కంటే పదింతలు బాగా చేశారు. కాదు చేయించుకున్నారు. చంద్రమోహన్, త్యాగరాజు, వాణిశ్రీ, విజయనిర్మల, కాకరాల వీళ్ళందరూ బియన్ రెడ్డిగారి ప్రొడక్ట్స్ అని చెప్పుకొని తీరాలి. ఇప్పటికే చంద్రమోహన్, విజయ నిర్మల, కాకరాల వీరంతా గర్వంగా చెప్పుంకుంటారు. అంజలీ దేవి నటన పరాకాష్టకు చేరింది. మదర్ ఇండియాలో నర్గిస్ నటనని తలపింపచేసింది. మరపించిందన్నా అతిశయోక్తి కాదు.. !

**పాటలే ప్రాణం**

ఈ మాట ఎవరూ కాదనలేని సత్యం! బి.గోపాలం, ఎ. రాజు గతంలో మాస్టర్ వేణు దగ్గర పని చేశారు. ఆదినారాయణరావు దగ్గర కొంతకాలం పనిచేశారు. ఎక్కువకాలం రాజేశ్వరరావు గారి దగ్గర పనిచేశారు. వీరిలో బి. గోపాలం విద్వత్తు రెడ్డిగారికి నచ్చింది. గోపాలం మంచి స్వర కర్త మాత్రమే కాదు మంచి గాయకుడు కూడా. గొప్పపాటలు పాడాడు. ముఖ్యంగా బియన్ రెడ్డిగారి ప్రియశిష్యుడు వేషభాషల్లో ఆయన్నే అనుసరించేవాడు. అందుకని ఇద్దరికీ అవకాశం ఇచ్చారు. ఇద్దరూ పనిచేశారు. రెడ్డిగారి మనోభావాల్ని ఆకళింపు చేసుకొని పనిచేసింది గోపాలం గారే! 'రంగులరాట్నం' సినిమా అనగానే మెట్టమొదట గుర్తుకొచ్చే పాట 'నడిరేయి ఏ జాములో స్వామీ నిను చేర దిగి వచ్చునో....'. ఈ పాట జానకి గారు పాడారు. త్యాగరాజు, వాణిశ్రీల మీద చిత్రీకరించారు. ఈ పాట ఇంటింటా మార్మోగిపోయింది. ఇప్పటికీ ఇదొక మంచి పాటగా అభిమానుల గుండెల్లో నిలిచిపోయింది. అలాగే మరో పాట 'కనరాని దేవుడే....' ఈ పాట విజయనిర్మలపై చిత్రీకరించారు. ఈ పాటని మృధుమధురంగా పాడారు. దాశరధి కృష్ణమాచార్య ఈ పాటని రాశారు. 'వెన్నెల రేయి చందమామ వెచ్చగా వుంటుంది మామా మనసేదోలావున్నాది' ఈ పాటని బి గోపాలం. ఎస్.జానకి పాడారు. 'దేశభక్తులం మేమండీ...దేహి అంటూ వచ్చామండీ'...ఈ పాటలు కొసరాజు గారు రాయగా...మాధవపెద్ది, పిఠాపురం, బి.గోపాలం బృదం పాడారు. మరో ఆణిముత్యంలాంటి పాట టైటిల్ సాంగ్. 'కలిమి నిలవదు లేమి నిలవదు కలకాలమొకరీతి గడవదు– నవ్విన కళ్ళే చెమ్మగిల్లవా...వాడిన బ్రతుకే పచ్చగిల్లదా. ఇంతేరా ఈ జీవితం. తరిగే రంగులరాట్నమూ' ఇది ఒక అద్భుతమైనపాట. భుజంగరాయ శర్మ రాసిన ఈ పాట ఘంటసాల బి.గోపాలం ఇంకొందరు కలిసి బృందగానం చేశారు. 'రంగులరాట్నం సినిమాకి జీవధార ఈ పాట... ఈ పాటలోంచే సినిమా కథ పుట్టుకొచ్చింది. ఈ పాటలోని మాటలు నిత్య సత్యాలు...అప్పటికీ....ఇప్పటికీ ఎప్పటికీ నిలుస్తుందీ పాట. పాటలన్నిటికీ ప్రాణం పోసిన వ్యక్తులు రాజేశ్వరరావు. బి. గోపాలం ఇద్దరూ అయితే ఇందులో సింహభాగం బి.గోపాలంకే దక్కుతుందని స్వయంగా బిఎన్ రెడ్డి గారే ఒప్పుకున్నారు. అంతేకాదు వారి క్లాసికల్ మూవీ 'బంగారు పంజరం' చిత్రానికి బి.గోపాలం గారినే స్వరకర్తగా నియమించారు. ప్రతిభను మరిచిపోకూడదు. అలాగే గోపాలం గారిని కూడా...

**రిలీజ్‌కి ముందు**

వాహినీ స్టూడియో 'ఎ' థియేటర్లో సినిమా వేశారు. అతిరథ మహారథులందరూ సినిమా చూశారు. ప్రెస్సు వాళ్ళూ కొందరు చూశారు. ప్రివ్యూ అయిపోయింది. ఎవరిమానాన వాళ్ళు ఆల్‌దిబెస్ట్ చెప్పుకొని వెళ్ళిపోయారు. చిత్రం బావుందని గానీ బాగాలేదని గానీ ఎవరూ చెప్పలేదు. అసలే రెడ్డిగారికి టెన్షన్ ఎక్కువ. ఎవరి ముఖంలోనూ చిరునవ్వు కనిపించక పోయేసరికి కంగారు పడిపోయారు. అందులో నటించిన నటీ నటులు మాత్రం బ్రహ్మాండంగా వుందని అన్నారు. నటించేవారికి...ఎటువంటి సినిమా అయినా బ్రహ్మాండంగా వుంటుంది. వారి మాటల్ని పట్టించుకోనవసరం లేదు. కొంతమంది పెద్దలు తెలివిగా సినిమాలో పాటలు చాలా బావున్నాయి. అన్నారు. నాగిరెడ్డి చక్రపాణిగార్లు ఆఖరికి 'ఇంతగా ఆలోచించవలసిన అవసరం లేదు. ఈ చిత్రం నిర్మాణానికి ముందే ఎక్స్‌పెరిమెంట్ అనుకున్నాంగా...ఎక్స్‌పెరిమెంటే బావుంది. రిజల్టు చూడాలి! అన్నారు తెలివిగా.

**ఇదో సంచలన విజయం**

అందరూ నూతన నటీనటులతో నిర్మించబడిన రంగుల రాట్నం రిలీజయ్యింది. ఆ నోటా ఈ నోటా విన్న ప్రజలు బ్రహ్మరథం పట్టారు. సంచలన విజయం సాధించింది. నటీనటులందరికీ మంచి పేరొచ్చింది. ముఖ్యంగా తల్లిపాత్రలో అంజలీ దేవికీ...చిన్నకొడుకు పాత్రలో చంద్రమోహన్‌కీ, 'నడిరేయి ఏ జాములో' పాటలో నటించిన త్యాగరాజు, వాణిశ్రీలకీ రంగులరాట్నం టైటిల్ సాంగ్ రాసిన భుజంగరాయశర్మకీ. చిన్న పాత్రలకీ మంచి మార్కులు పడ్డాయి. విడుదలయిన అన్ని చోట్లా ఎనభైశాతం థియేటర్లలో శతదినోత్సవాలు జరుపుకుందీ చిత్రం. బిఎన్ రెడ్డి గారి కల కళాత్మకమైంది. ఈ సినిమా కథలో విలన్లుండరు. ఫైట్లూ వుండవు. మాస్ పాటలూ వుండవు. వున్న దల్లా 'కలిమి నిలవదు లేమి నిలవదు... కలకాల మొకరీతి గడవదు...నవ్విన కళ్ళే చెమ్మగిల్లవా... వాడిన బ్రతుకే పచ్చగిల్లదా..ఇదే జీవితం..ఎవరి జీవితమైనా ఇంతే....ఈ జీవన సత్యాన్ని అందంగా ఆవిష్కరించిన దర్శకపితామహుడు ధన్యుడు.

- ఇమంది రామారావు
9010133844

# ఒక అనివార్య బహుజన కవిత్వం

ప్రపంచీకరణ నుంచే అస్తిత్వ ఉద్యమాలు, పోరాటాలు ప్రారంభమయ్యాయనే అంచనాలకు భిన్నంగా ఈ దేశంలో రెండు వేల ఆరు వందల సంవత్సరాల కిందటే "బహుజన హితాయ-బహుజన సుఖాయ" అన్న బుద్ధుడు బహుజన తాత్వికతను సామాజికంగా సాంస్కృతికంగా, ఆర్థికంగా పీడనకు గురౌతున్న వివిధ సమూహాలను సంఘటితం చేశాడు. పురాతన కాలం నుంచీ బహుజనుల అస్తిత్వ పోరాటాల చరిత్రే బహుజనేతరుల ఆధిపత్య పోరాటాల చరిత్రగా మారిపోయిందనే వాస్తవాన్ని తన తాజా కవితల సంపుటి "అనివార్యత లోకి" ద్వారా ఆవిష్కరించాడు కవి సన్ని (రాపాక సన్ని విజయ్ కృష్ణ). మొత్తం ఇరవై నాలుగు కవితలున్న ఈ పుస్తకంలో దేనికదే చదివిస్తుంది. తొలి కవిత 'ఒక అనివార్యతలోకి' లో ఎన్నో అంశాలను స్పృశిస్తూనే చివరికి " అనాదిగా యుద్ధకాంక్ష లేని మనం...ఒక యుద్ధం వైపుకి...అనివార్యంగా..అత్యవసరంగా కదలాల్సొచ్చి...ఆగమాగమైపోతూ మనం" అని ముగించిన తీరు నేటి పరిస్థితులకు అద్దం పడుతోంది. రెండో కవిత 'రాతి దిగులు'లో "రాతి గుండెలు పగిలి..ఒక జల..పెల్లుబికి రావాలిగాని...జాతి పునరుజ్జీవానికి" అని ఆకాంక్షిస్తాడు. 'మరణం కోసం మేల్కొంటాను' కవితలో "మనిషి మనిషిగా బతకనీయని ఆంక్షలున్నాక ....అంతకంటే బలమున్నదే నా మరణం" అని స్పష్టం చేస్తాడు. 'సత్యం' కవితలో "భరత ఖండం నామవాచకానికి కులం సర్వ నామం" అని చెబుతూనే "అణిచివేతకు తిరగబడని బలపడని ఏ జాతైనా నశించిపోతుందని అంబేద్కర్ మహాశయుడు చాటిన సత్యమిదే" అంటూ కర్తవ్య బోధ చేస్తాడు. మరో కవితలో "కట్టుబాట్లు... చట్టాలు...ఒప్పందాలు...మీ సహజ కవచాలు " అంటూ మనువాదుల కుటిలత్వాన్ని బయటపెడతాడు. బహుజన తాత్వికతని గందరగోళానికి గురిచేసే సంకుచిత ఆలోచనాపరులకు షాకిచ్చేలా ఈ కవితలన్నీ ఉన్నాయి. అడుగడుగునా అబ్బురపరిచే వాస్తవికతని తన కవితాక్షరాల నిండా సన్ని వెదజల్లాడు. వాటిని ఏరుకుని జీవనాకృతులుగా పేర్చుకోవాల్సిన అవసరాన్ని ఆతను తప్పనిసరి అని చెబుతున్నాడు. తాత్కాలిక ప్రతీఘాతక దళిత ఉద్యమాలను ఎండగడుతూనే శాశ్వత ఫలితాలనిచ్చే వ్యూహాత్మకమైన, ప్రణాళికా బద్ధమైన, సుదీర్ఘపోరాటాలు, ప్రజాఉద్యమాలు అవసరమని కవి తన ఆలోచనా వైశాల్యాన్ని కవితల్లో ఆవిష్కరించాడు. ఎంతో మంది తామే తిరుగులేని కవులమని జబ్బలు చరుచుకుంటున్న వేళ వారంతా ఓకసారి ఈ సంపుటిలోని కవితలు చదివితే తాము రాయలేనిది... ఇందులో ఉన్నదేమిటో...నేటి సమకాలీన సమాజంలో తాము ఎవరి కోసం సాహిత్య సృజన చేస్తున్నామో స్వీయ విమర్శ చేసుకోక తప్పదు. వయసులో చిన్నవాడైనా 'సన్ని' కవిత్వంలో ఒక గాఢమైన తాత్వికత కన్పిస్తుంది. అయితే అది సమాజానికి అవసరం లేనిది కాదు... అత్యవసరమైనదే కావడం విశేషం. ఆతనే ఈ సంపుటి చివరిగా చెప్పుకున్నట్లు "ఇది కవిత్వమని, నేను కవిని అని అనుకోవటం పేర్లు పెట్టడం నాకిష్టం లేదు. నా దు:ఖానికి, తిరుగుబాటుకి, పోరాటానికి ఇదొక అభివ్యక్తి అంతే." అనడం సమాజం పట్ల అతనికి ఉన్న వినమ్రతకు దర్పణంగా నిలుస్తోంది. కవిత్వం రాస్తున్నామని అనుకునేవారే కాకుండా సమాజంలో అన్ని వర్గాల వారంతా చదివి ఆలోచింపజేసే కవితలివి.



**పుస్తకంపేరు :** అనివార్యత లోకి (కవితా సంపుటి)
**కవి :** సన్ని (రాపాక సన్ని విజయ్ కృష్ణ)
**పేజీలు :** 84,**ధర :** రూ 70/-
**ప్రతులకు :** 11-3-67/ఏ, అప్పికొండ వీధి,భీమిలి, విశాఖ పట్నం జిల్లా, పిన్ : 531163, సెల్ : 8332975458

**- బెందాళం క్రిష్ణారావు**

---



# పాతికేళ్ల బాలుడు

కౌమారానికి యవ్వనానికి తేడా తెల్గిగ్గా గుర్తుపట్టేయొచ్చు ముఖం చూసి. కానీ పాతికేళ్లకు దగ్గరవుతున్నా ఇంకా బాలుడిగానే కనిపిస్తాడు క్రొయేషియాలోని జాగ్రెబ్‌కు చెందిన తొమిస్లావ్ జ్యూరెక్. పిట్యూటరీ గ్రంథికి చెందిన లోపం వల్ల అతడి ఎదుగుదల ఆగిపోయింది. ఇంకా 13 ఏళ్ల పిల్లాడిలానే కనిపిస్తాడు. పిట్యూటరీ గ్రంథి వయస్సుకు తగ్గట్టు శరీర పరిణామాల్ని నియంత్రిస్తుంటుంది. అది దెబ్బతినడంతో శరీరం ఎదుగుదలలో సమస్యలు వస్తుంటాయి.

తొమిస్లావ్‌కు ఈ విచిత్ర పరిస్థితి కొన్ని సమస్యల్ని, కొన్ని అవకాశాల్ని కలిగిస్తోంది. పెద్దలకు మాత్రమే అనే విషయాల దగ్గర మనోడికి కష్టాలు వస్తాయి. అలాగే వయసుకు మించి సామర్థ్యం ప్రదర్శించే విషయాల్లో అవకాశాలు వస్తున్నాయి. అలాగే ఓ ప్రధాన ఆంగ్ల టీవీ నాటికలో నటించే చాన్స్ దక్కించుకున్నాడు. పెళ్లీడు వచ్చినా ప్రశాంతంగా ఉండటానికి కారణం మరో పదేళ్లయినా వయస్సు మళ్లినట్టు కనిపించలేననే భావనే. తొమిస్లావ్ ఎక్కడైనా సిగరెట్లు తాగుతూ మద్యం పుచ్చుకుంటూ కనిపిస్తే 'ఆరి బడవా ఈ వయస్సుకే అన్నీ అలవాట్లా..!' అని తిట్టిపోస్తుంటారట. ఆ తర్వాత మనోడిచ్చే వివరణ కూడా నమ్మలేకపోవడంతో ఐడీ కార్డో మరో వయసు ధృవీకరణ పత్రాన్నో చూపించి హమ్మయ్య అనుకున్న సందర్భాలు రోజూ ఎదురు పడుతూనే ఉంటాయట. తన వల్ల బార్ వెయిటర్లు తిట్లు తిన్న సందర్భాలు ఉన్నాయట. ప్రస్తుతం ఐటీ కొలువు చేస్తున్న తొమిస్లావ్‌ను చూస్తే బాల మేధావి అని అందరూ భ్రమ పడుతుంటారు. అతడు బాలుడిగా ఉన్నప్పుడే నటన మీద ఆసక్తి కలిగి ఆ రంగంలోకి ప్రవేశించాడు. రంగస్థల దర్శకుడు బోరిస్ బాలాక్ తొలి



అవకాశాన్నిచ్చాడు. తొమిస్లావ్ ప్రత్యేకత గురించి తెలుసుకుని కెరీర్‌ను మలిచే మెంటార్‌గా మారాడు. పదేళ్లు పదేళ్ల బాలుడి పాత్ర పోషిస్తున్న వ్యక్తి బహుశా తొమిస్లావ్ ఒక్కడేనేమో అని ఆయన ఆట పట్టిస్తుంటాడు. జాగ్రెబ్ నాటకాల్లో నటిస్తూనే ఆ తర్వాత ఫిన్‌ల్యాండ్‌కు చెందిన సినిమాల్లోను చాన్స్‌లు కొట్టేశాడు తొమిస్లావ్. చైనాలో ఫుషాన్ కౌంటీలోని హుజు పట్టణానికి చెందిన జెంగ్ యుషాన్ అనే అమ్మాయిది కూడా ఇదే రకం సమస్య. ఆమెకు పిట్యూటరీ గ్రంథి వద్ద ట్యూమర్ ఉండటంతో ఏడేళ్లకే శారీరక ఎదుగుదల ఆగిపోయింది. ఆమె కూడా తొమిస్లావ్‌లానే బాలికలానే కనిపిస్తుంది.

# అక్కీ రోటీ

**కావాల్సిన పదార్థాలు**

బియ్యప్పిండి-1/2 కిలో
ఉల్లిపాయలు-2
పచ్చికొబ్బరి తురుము-1 కప్పు
క్యారెట్ తురుము -1 కప్పు
నువ్వులు-2 టేబుల్ స్పూన్లు
జీలకర-1 టేబుల్ స్పూన్
కొత్తిమీర తరుగు-1 కప్పు

ఉప్పు-రుచికి సరిపడా
పచ్చిమిర్చి తరుగు-2 టేబుల్ స్పూన్లు
కరివేపాకు- 4 రెబ్బలు

**తయారుచేసే విధానం**

ముందుగా ఒక బౌల్లో పైన చెప్పిన వస్తువులన్నింటినీ తీసుకుని అందులో మరుగుతున్న నీటిని పోసి ముద్దలా చేసుకోవాలి. ఈ ముద్దని తడి వస్త్రం మీద పెట్టి చేతికి తడిచేసుకుంటూ వేళ్ళతో పల్చని పూరీ ఆకారంలోకి వచ్చేలా అద్దాలి. ఇప్పుడు స్టౌవ్ పై ప్యాన్ పెట్టి కొద్దిగా నూనె వేసి వేడెక్కిన తర్వాత క్లాత్‌లో వుంచిన ముద్దని పెనంపై వేయాలి. రెండు వైపులా బంగారు రంగు వచ్చే వరకు వేయిస్తే అక్కీ రోటీ రెడీ! వీటిలో కూరగాయ ముక్కలు కూడా వున్నాయి కాబట్టి వేరే కర్రీ ఏమీ అవసరముండదు. కాస్త కారంగా తినాలనుకునే వారు పండు మిర్చి పచ్చడితో రోటీని తీసుకోవచ్చు. ఈ రోటీలని బియ్యప్పిండికి బదులుగా రాగిపిండితో కూడా తయారుచేసుకోవచ్చు.

# స్టిక్ మష్రూమ్



**కావాల్సిన పదార్థాలు**

పుట్టగొడుగులు -16
నువ్వులు -50 గ్రాములు
కార్న్‌ఫ్లోర్ (మొక్కజొన్న పిండి)-100 గ్రాములు
మైదా-50 గ్రాములు, జీడిపప్పు-25 గ్రాములు
పెరుగు-50 గ్రాములు, వెల్లుల్లి -50గ్రాములు, అల్లం- 25గ్రా, ఉప్పు-రుచికి సరిపడా, కారం-1 టీ స్పూన్, క్యాప్సికమ్ -1, టమాటా-1, ఉల్లిపాయ -1, కొత్తమీర తరుగు- 1/4 కప్పు
స్టిక్-1, నూనె-తగినంత

**తయారుచేసే విధానం**

క్యాప్సికమ్, టమాటా, ఉల్లిపాయలను చిన్న పుట్టగొడుగుల సైజులో తరిగి పక్కన పెట్టుకోవాలి. అందులో సగం ముక్కల్ని ఒక బౌల్‌లోకి తీసుకుని అందులో మైదా, కార్న్ ఫ్లోర్, పుట్టగొడుగులని కూడా వేసి కలుపుకోవాలి. ఇప్పుడు ఈ ముక్కల్ని ఒక్కొక్కటిగా స్టిక్‌కి గుచ్చాలి. ఒక ప్లేట్‌లో శుభ్రం చేసుకున్న నువ్వులని తీసుకోవాలి. స్టిక్‌కి గుచ్చిన ముక్కలకి అన్నివైపులా నువ్వులు అంటేట్టు అద్ది ఒక ప్లేట్‌లో వుంచాలి. ఒక బాణలిలో నూనె వేసి వేడెక్కిన తర్వాత పుట్టగొడుగులు గుచ్చిన స్టిక్‌ని బాణలిలో వుంచి ముక్కల్ని బంగారు రంగు వచ్చే వరకు వేయించి పక్కన పెట్టుకోవాలి. మరోక బాణలిలో కొద్దిగా నూనె వేసి వేడెక్కిన తర్వాత ముందుగా తరిగి వుంచిన టమాటా, క్యాప్సికమ్, ఉల్లిపాయ ముక్కలు, వెల్లుల్లి, అల్లం ముక్కలు వేసి బంగారు రంగు వచ్చే వరకు వేయించి ఒక బౌల్‌లోకితీసుకోవాలి. అందులో పెరుగు, ఉప్పు, వేసి కొంచెం నీటిని కలపాలి. ఇది చిక్కటి గ్రేవీలా అయ్యాక ముందుగా వేయించి పక్కన పెట్టుకున్న మష్రూమ్ స్టిక్స్‌ను ఈ గ్రేవీలో మునిగే వరకు ఉంచి రెండు నిమిషాల తర్వాత వేయించుకోవాలి. ఇప్పుడు దానిని ప్లేట్‌లో పెట్టి క్యారెట్, కీరదోసలతో గార్నిష్ చేసి సర్వ్ చేయాలి. ఈ మష్రూమ్ స్టిక్‌ను సాస్‌తో తింటే చాలా రుచిగా ఉంటుంది. దీన్ని పిల్లలు బాగా ఇష్టపడతారు. అందుకే కాస్త వేడి వేడిగా వున్నప్పుడే కొత్తిమీర తురుగుతో గార్నిష్ చేసి స్టిక్ మష్రూమ్స్‌ని పిల్లలకి అందిస్తే సరి!

# పనీర్ మెజెస్టిక్

**కావాల్సిన పదార్థాలు**

పనీర్-100గ్రా
మైదా-2 టేబుల్ స్పూన్లు
కార్న్‌ఫ్లోర్ -రెండు టేబుల్ స్పూన్లు, కోడిగుడ్డు-1
అజనొమోటో-1/2 టీ స్పూన్, మిరియాల పొడి -1/2 టీ స్పూన్, ఉప్పు-రుచికి సరిపడా, పచ్చిమిర్చి తరుగు- 1 టేబుల్ స్పూన్, వెల్లుల్లి తరుగు-1 టేబుల్ స్పూన్, పుదీనా పేస్ట్ -1 టీ స్పూన్, ఎండుమిర్చి-2, కారం-1 టేబుల్ స్పూన్
ఫుడ్‌కలర్- నచ్చిన రంగు, నిమ్మకాయ చెక్క-1
నూనె-వేయించుకోడానికి సరిపడా

**తయారుచేసే విధానం**

పనీర్‌ను పొడవుగా కట్ చేయాలి. అందులో మైదా, కార్న్‌ఫ్లోర్, అజనొమోటో, మిరియాలపొడి, కోడి గుడ్డు సొన, ఉప్పు, ఫుడ్ కలర్ అన్నింటినీ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంలో పనీర్ స్టిక్స్‌ని రోల్‌చేయాలి. ముక్కలన్నిటికీ మిశ్రమ పట్టేలా చేసి నూనెలో దోరగా వేయించుకుని పక్కనపెట్టుకోవాలి. ఇప్పుడు ఒక బాణలిలో కొద్దిగా నూనె వేసి వేడెక్కిన తర్వాత పచ్చిమిర్చి తరుగు, వెల్లుల్లి ముక్కలు, పుదీనా పేస్టు వేయాలి. రెండునిమిషాల తర్వాత నిమ్మరసం, కారం, అజనొమోటో వేసి తాలింపు సమంగా కలిపి ముందుగా వేయించి పెట్టుకున్న పనీర్ స్టిక్స్‌ని కూడా వేసి వేయించి స్టౌవ్ కట్టేయాలి. ఐదు నిమిషాల తర్వాత సర్వింగ్ ప్లేట్స్‌లోకి పనీర్ స్టిక్స్‌ని తీసుకుని కొత్తిమీర, క్యారెట్, ఉల్లి తరుగుతో గార్నిష్ చేసి పనీర్ మెజెస్టిక్స్‌ని అతిథులకందించండి.

## భిన్నమైనది ఏది ?

ఇక్కడ మొత్తం నాలుగు వరుసల్లో కొన్ని కీటకాలు ఉన్నాయి. అయితే ఒక్కో వరుసలో వున్న కీటకాల్లో ఒకటి తేడాగా వుంది. అదెక్కడుందో కనిపెట్టి సున్నా చుట్టేయండి.





## రంగులు అద్దండి

## గుర్తించండి

పిల్లలూ! మీకు తెలిసిన కొన్ని పదాలను ఇక్కడుంచాం! పైనున్న అక్షరాల పట్టికలో అవెక్కడున్నాయో గుర్తించి పెన్నుతో మార్క్ చేయండి.





F E A S T C E I
H K M P U V F N
T Z R B R E A D
H A U F K O L I
A P P L E W L A
N E I X Y Q T N
K Y S O N L G S
S D J C O R N B



1. Apple
2. Bread
3. Corn
4. Fall
5. Feast
6. Indians
7. Thanks
8. Turkey

## కనిపెడదాం

ఇక్కడ ఆరు వరుసల్లో కొన్ని వస్తువులు, పండ్ల బొమ్మలున్నాయి. అయితే మీరు చేయాల్సిందేంటంటే పైనున్న పదాల ఆధారంగా ఆ బొమ్మలు ఏ వరుసలో వున్నాయో గుర్తించండి.

bicycle | bird | cat | door | bell | spade



## నేర్చుకుందాం

**పి**ల్లలూ! మీకు బొమ్మలు గీయడమంటే భలే ఇష్టం కదా! మీ కోసం ఆర్టిస్ట్ అంకుల్ ముందుగా జెల్లీ ఫిష్ బొమ్మని గీసుంచాడు. మీరూ జాగ్రత్తగా ప్రయత్నించండి.



## అతికిద్దాం

**చిం**టూకి ఈ మధ్య అల్లరి మరీ ఎక్కువైపోయింది. టెడ్డీబేర్ బొమ్మను కత్తిరించి అతికించకుండా వెళ్లిపోయాడు. పక్కన ఇచ్చిన బొమ్మ ఆధారంగా మీరు దాన్ని జాగ్రత్తగా అతికించేయండి.

# కొత్త ఆట నేర్పాడు

**పి**ల్లలూ!
మీలో చాలా మందికి చెస్ గేమ్ అంటే చాలా ఇష్టం కదా... ఎత్తుకుపై ఎత్తుతో మీ ఫ్రెండ్‌కి చెక్‌పెట్టేస్తూ వారిని ఓడిచడం, ఒక్కో సారి ఓడిపోవడం సాధారణమే. అయితే ఎక్కువ మంది ఫ్రెండ్స్ ఉన్నప్పుడు ఇద్దరికి మించి చెస్ బోర్డ్‌పై ఈ ఆట ఆడాలంటే కష్టమే కదా. మరీ ఇద్దరికే కాకుండా ఎక్కువమంది కలిసి ఆడుకునేలా చెస్‌బోర్డు వుంటే బావుండు అని మీకెప్పుడైనా అనిపించిందా. మీకు అలా అనిపించిందో లేదో తెలీదుగానీ జయ్‌పూర్‌కి చెందిన హ్రిదయేశ్వర్ సింగ్(13)కి మాత్రం అలానే అనిపించిందట. ఓ రోజు వాళ్ళుండే అపార్ట్‌మెంట్‌లో తన ఆరుగురు ఫ్రెండ్స్‌తో కలిసి తనకి ఇష్టమైన చెస్ గేమ్ మొదటు పెట్టేశాడు. అయితే ఒక్కోక్కరితో కాకుండా అందరూ కలిసి ఆడుకునేలా ఒక చెస్‌బోర్డ్ వుంటే బావుండని పించిందట తనకి. ఎక్కువ మంది ఆడుకునేందుకు వీలుగా వుండే బోర్డుని కొనివ్వమని తండ్రిని అడిగాడట మన హ్రిదయేశ్వర్. అలాంటివి ఇంకా అందుబాటులోకి రాలేదని చెప్పడంతో కాస్త బాధకలిగిందట. అయితే ఆ విషయాన్ని అక్కడితో వదిలేకుండా దాన్ని కాస్త సీరియస్‌గానే తీసుకున్నాడు. ఆరుగురు ఒకే సారి ఆడే ఒక చెస్‌బోర్డుని కనిపెట్టాలనే ఆలోచన మొదలయ్యింది. తన తండ్రి సరోవర్ సింగ్ భాటియా సాయంతో ఆరుగురు ఒకే సారి ఆడే చెస్ బోర్డుని కనిపెట్టాడు హ్రిదయేశ్వర్. అప్పటికి తన వయసు తొమ్మిది సంవత్సరాలు. ఆ తర్వాత పన్నెండు, అరవైమంది ప్లేయర్లు ఆడే చెస్‌బోర్డులనీ డిజైన్ చేశాడు. నిజానికి ఈ బోర్డులు ఎక్కువమంది కలిసి ఆడే వీలునే కాదు ఆట తీరులో కూడా ఎన్నో కొత్త ఆలోచనలని ముందుకు తెచ్చాయి. క్యావిన్ కారే స్పెషల్ రికగ్నిషన్ అవార్డ్‌తోపాటు చెయిల్డ్ ఇన్నోవేటర్ అవార్డును అందుకున్నాడు. అంతే కాదు 60 మంది ఒకేసారి ఆడగలిగే చెస్‌బోర్డ్‌పై పేటెంట్ రైట్‌ని పొందిన భారతీయ అతి పిన్న ఆవిష్కర్తగా కూడా రికార్డునమోదయ్యింది. వృత్తాకారంలో అతిపెద్ద సెచ్‌బోర్డుని తయారు చేయడంతోపాటు తనలా వీల్ చెయిర్‌కే పరిమితమైన వారు వాహనాలకు ఎక్కేందుకు వీలుగా ఒక ర్యాంప్ వ్యవస్థని కూడా కనిపెట్టేశాడు. అందుకుగాను

2014లో డాక్టర్ భాటియా పాజిటివ్ హెల్త్ అవార్డుకు ఎంపికైన హ్రిదయేశ్వర్ క్రికెట్ దిగ్గజం ధోని చేతులమీదుగా ఈ అవార్డుని అందుకున్నాడు. స్టీఫెన్ హాకింగ్ రోల్ మోడల్‌గా చేసుకున్న హ్రిదయేస్వర్ భవిష్యత్తులో సైంటిస్ అవ్వాలనుకుంటున్నాడు. తన ఆశయం నిరవేరాలని మనమూ కోరుకుందాం. ✦

# పదవికాసం - 67

కూర్పు: రావెల్ల

## ఆధారాలు

### అడ్డం

1. రూపాయికి అణాలు ఎన్ని (4)
3. అన్నం మెతుకులుగా ఉడకడం (4)
7. నాలుగో వంతు (2)
8. మేఘాలు (3)
9. అధికుడు కుడి నుండి (2)
12. నటించేవాడు (3)
13. తియ్యని (3)
17. ప్రపంచం (2)
18. నాట్యం చేసే స్త్రీ (3)
19. నలుపు (2)
22. మెరుపు తీగ (4)
23. మొలకు కట్టుకునే తాడు (4)

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | ✿ | 3 | 4 | | 5 |
| | ✿ | | ✿ | 6 | ✿ | | ✿ | |
| 7 | | ✿ | 8 | | | ✿ | 9 | |
| | ✿ | 10 | ✿ | | ✿ | 11 | ✿ | |
| ✿ | 12 | | | ✿ | 13 | | | ✿ |
| 14 | ✿ | | ✿ | 15 | ✿ | | ✿ | 16 |
| 17 | | ✿ | 18 | | | ✿ | 19 | |
| | ✿ | 20 | ✿ | | ✿ | 21 | ✿ | |
| 22 | | | | ✿ | 23 | | | |

### నిలువు

1. శిశువు (4)
2. కీడు (2)
4. ధ్వని (2)
5. లక్ష్యపెట్టు (4)
6. భర్త (3)
10. ప్రజాదరణ పొందిన పద్య రకం (3)
11. తుమ్మెద (3)
14. అండాశయం (4)
15. వ్యాపారం (3)
16. శ్మశానం (4)
20. ఇల్లు (2)
21. స్వప్నం (2)

## సుడోకు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 9 | 8 | | | | | 3 | 2 | |
| | 1 | 6 | 4 | | | | | |
| 2 | | 3 | | 6 | | | | |
| | | | 5 | 7 | | | 1 | 2 |
| | 9 | | | 3 | | | 4 | |
| | | | | 4 | | | 7 | |
| 4 | 5 | 2 | 1 | | 6 | | | |
| 7 | 3 | | | | | | | |
| | | 1 | | 5 | | | 9 | |

## గతవారం జవాబులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 9 | 2 | 8 | 3 | 7 | 5 | 1 | 4 | 6 |
| 1 | 5 | 4 | 9 | 2 | 6 | 7 | 8 | 3 |
| 6 | 7 | 3 | 8 | 1 | 4 | 5 | 9 | 2 |
| 4 | 9 | 6 | 1 | 3 | 2 | 8 | 5 | 7 |
| 7 | 8 | 2 | 4 | 5 | 9 | 6 | 3 | 1 |
| 3 | 1 | 5 | 6 | 8 | 7 | 9 | 2 | 4 |
| 5 | 6 | 1 | 2 | 9 | 3 | 4 | 7 | 8 |
| 2 | 4 | 7 | 5 | 6 | 8 | 3 | 1 | 9 |
| 8 | 3 | 9 | 7 | 4 | 1 | 2 | 6 | 5 |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 స | వ | 2 రిం | చు | ✿ | 3 చి | 4 గు | రిం | 5 చు |
| వ | ✿ | గు | ✿ | 6 సం | ✿ | ద్ధ | ✿ | ల |
| 7 ర | మ్యం | ✿ | 8 ఆ | స్కా | రం | ✿ | 9 నూ | క |
| లు | ✿ | 10 కో | ✿ | రం | ✿ | 11 ద | ✿ | న |
| ✿ | 12 ఆ | న | క | ✿ | 13 రా | బం | దు | ✿ |
| 14 స్వా | ✿ | లు | ✿ | 15 స | ✿ | రు | ✿ | 16 ర్ణం |
| 17 భి | క్ష | ✿ | 18 అ | మ | రం | ✿ | 19 పు | చూ |
| మా | ✿ | 20 కా | ✿ | రం | ✿ | 21 వా | ✿ | ఖ |
| 22 నం | దీ | ము | ఖం | ✿ | 23 ప | ర | వ | శం |





చిటపట చినుకులు పడుతూ ఉంటే కనీసం మన మనసన్నా డ్యాన్స్ చేసేస్తుంది. అందుకే వాన పాటలూ ప్రత్యేకం. మనం సరే మరి చినుకులు నాట్యం చేస్తే..! మన కంటికి సరిగ్గా వాటి నృత్యం కనిపించదు. మనమెలాగు కాలాన్ని స్లో చేయలేం. కళ్లను జూమ్ చేసి చూడలేం. మరి వాటి నృత్య భంగిమల్ని కళ్లారా ఎలా చూడగలం. అందుకే ఈ చిత్రాల్ని మీకు అందిస్తున్నాం. టైమ్‌ల్యాప్స్ కెమెరా టెక్నిక్‌తో వాన చినుకులు పడే దృశ్యాల్ని బంధిస్తే ఎన్నో ఆసక్తి రూపాల్లో అవి రూపుమారడం కనిపిస్తుంది. అలా తీసినవే ఈ చిత్రాలు. చూసి ఆనందించండి.

# చినుకు స్టెప్పేస్తే..






## ఉత్పాదన భూమిపైనే అయినది, కానీ భూమిలోపల 'జైన్ డ్రిప్' తో సరి అయిన గాలి తగిలినచో పంట దిగుబడి అధికమగును



**జైన్ డ్రిప్ ఉపయోగములు**

- జైన్ డ్రిప్, పంటలకు ఎంత నీరు కావలయునో అంతే నీటిని అందించును. - మొక్కకు అందుబాటులో తేమ లభించుట వలన మొక్క ఏపుగా పెరిగి పంటలో అధిక దిగుబడికి దోహదము చేయును. - నీరు తగిన మోతాదులో లభించుట వలన పంటకు 80 నుండి 90 శాతం నీటిని సద్వినియోగమునకు అవకాశము కలదు. - కూలీల ఖర్చులో ఆదా, విద్యుత్ ఆదాలో రామబాణములాగా పనిచేయును. - అధిక వ్యయముతో కూడుకున్న రసాయనిక ఎరువు, నిర్దేశించిన ఫలితము పంట పైయిచ్చి, అధిక దిగుబడులకు ఆస్కారము కలదు.

**జైన్ డ్రిప్ ఎంత కోరితే అంత, ఎక్కడ కోరితే అక్కడ, అత్యధిక దిగుబడులు ఇచ్చు వరాలమూట**

toll free : 18005997899, 040-27654681, Email : jainhyderabad@jain.com. Website : www.jains.com

జైన్

జైన్ ఇరిగేషన్ సిస్టమ్స్ లిమిటెడ్

హైదరాబాద్ అడ్రస్
1-1-782/బి/8, పార్క్ ఎదురుగా, కెనరాబ్యాంక్ దగ్గర,
గాంధీనగర్, హైద్రాబాద్-500 080
9440797846, 9440797816, 9440797825

గుంటూరు అడ్రసు
ఫ్లాట్ నెం.302, నివాస్ ఎన్‌క్లేవ్, శ్రీరాంనగర్, 11వ లేన్
ఆర్‌టిఓ ఆఫీస్ రోడ్ దగ్గర, గుంటూరు, 522 034
9440797807, 9440797850, 9440797840

26

www.aditya.ac.in

# ADITYA
## EDUCATIONAL INSTITUTIONS

ADITYA — ENLIGHTENS THE NESCIENCE

ADITYA EDUCATIONAL INSTITUTIONS 1984-2017 33 YEARS OF EXCELLENCE

**An AUTONOMOUS Institution** | **NAAC "A" GRADE**

**INDIA'S FIRST Microsoft**
Ed-Vantage Platinum Campus

**Microsoft**
INNOVATION CENTER

**Cisco**
Networking Academy®
Mind Wide Open™

### Courses Offered

**Diploma, B.Tech, B.Pharmacy, Pharma D, BBA, MBA, MCA**

### Post Graduation courses

**M.Tech, M.pharmacy, PGDM**

**PETROLEUM, MINING & AGRI**
CIVIL, MECH,
ECE, EEE, CSE, IT

**SEPARATE HOSTEL FOR BOYS & GIRLS**



### Campus Highlights

- Discipline is the hallmark
- A huge campus situated in 180 Acres
- Green zone with zero percent pollution
- Concentrated effort in the learning process
- Separate blocks for Juniors' Class Work
- Periodical feedback from the students
- Industry oriented teaching
- 25 Efficient members in CRT
- E-classrooms
- WiFi Campus
- Project Clubs
- AC Seminar halls
- Open Air Theatre
- Girls waiting halls
- Separate Hostels for Boys & Girls
- AC / Non-AC Hostels

### ACCOLADES & RANKINGS

- 2017-18 GRADE AAA from CAREERS360 THE COMPLETE CAREER MAGAZINE
- 14th RANK in A.P. TIMES OF INDIA
- 34 RANK in INDIA HIGHER EDUCATION Review
- South INDIA TOP RANK 6 siliconindia
- SOUTH ZONE 4th RANK DM DIGITAL MAILERS

## ADITYA - A SYNONYM FOR PLACEMENTS

**1043 CAMPUS PLACEMENTS** in Academic year 2016-17
still counting...

CAMPUS RECRUITMENT TRAINING (CRT) is part of the Curriculum of Aditya from I year itself.

# ADITYA

COUNSELLING CODES

| | |
|---|---|
| College of Engineering | ACES |
| College of Engg & Tech. | ACET |
| Engineering College (An AUTONOMOUS INSTITUTION) | ADTP |

ADB Road, Surampalem - 533 437, E.G.Dt.,AP.

Cell : 70950 76663, 76664, 76665, E-mai: admissioncell@aec.edu.in

## Check List

| | | | |
|---|---|---|---|
| Book Number | KNSR02B174 | Date | 3/09/22 |
| Front Cover | yes | Back Cover | yes |
| Blank Pages | NO | | |
| Missing Pages | NO | | |
| Prepared By | Lakshmi | Cutting By | Lakshmi |
| Scanned By | Pradhya.D. | Pages | 29 |